## మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా

మిగతా1 2లో..

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## తెలంగాణ నేతల సిఫార్సులకు నో

ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న ఇవో

తిరుమల,డిసెంబర్28(ప్రజాజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 29 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 231 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు

కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర



న్యూఢిల్లీ,డిసెంబర్28(ప్రజాజ్యోతి): ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్,

మిగతా 2లో..

## సంక్రాంతి నుంచి రైతు భరోసా

సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం

రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు

రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే

మిగతా 2లో..



# టెండర్లకు ఆహ్వానం

రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణంలో పురోగతి

నాలుగు లేన్ల ఎక్స్‌ప్రెస్ వే కోసం టెండర్స్ ఆహ్వానం

గిర్మాపూర్ నుంచి యాదాద్రి వరకు నిర్మాణం

రెండేళ్లలో ఆర్‌ఆర్‌ఆర్ పూర్తి చేయాలన్న కేంద్రం

రిజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంపై కేంద్రం కీలక ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక అడుగు పడింది. హైదరాబాద్ ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్రం టెండర్లు ఆహ్వానించింది. నాలుగు లేన్ల ఎక్స్ ప్రెస్ వే కోసం టెండర్స్ పిలిచింది. సంగారెడ్డిలోని గిమ్మాపూర్ నుంచి యాదాద్రి వరకు పనులు జరగనున్నాయి. మొత్తం నాలుగు భాగాలుగా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఇందుకు గానూ రూ. 5 వేల 555 కోట్ల పనుల కోసం టెండర్లను పిలవగా, రెండు సంవత్సరాల్లో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నిబంధన పెట్టింది. సంగారెడ్డి జిల్లా గిర్మ్ పూర్ గ్రామం నుంచి రెడ్డిపల్లి గ్రామం వరకు 34.5 కిలోమీటర్లు. రెడ్డిపల్లి గ్రామం నుండి ఇస్లాంపూర్ గ్రామం వరకు 26 కిలోమీటర్లు. ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం

మిగతా 2లో..





## సాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ భద్రత తొలగింపు

తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి సాగర్

నాగార్జునసాగర్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ భద్రత తొలగించారు. నాగార్జున సాగర్ డ్యాం తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి వచ్చింది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం

మిగతా 12లో..

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్

తనిఖీలు నిర్వహించి హెచ్చరించిన పోలీసులు

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర పోలీసులు అప్రమత్తం అయ్యారు. పబ్, బార్‌ల, ఈవెంట్ నిర్వహిస్తున్న నిర్వహకులపై నిఘా పెట్టారు. హైదరాబాద్ లోని పబ్బులు, బార్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లపై నిఘా పెంచారు. న్యూయర్ వేడుకలపై రంగంలోకి దిగిన నార్కొటిక్స్ బ్యూరో పోలీసులు.. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో కలిసి తనఖీ చేశారు. వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ కు వినియోగించకుండ చర్యలు తీసుకోవాలని యజమానులకు ఆదేశించారు. డ్రగ్ ఫ్రీ వేడుకలు నిర్వహిస్తామని వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నారు. బంజారాహిల్స్

మిగతా 12లో..

## ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి
- కొత్త ఏడాదిలో హైడ్రా మరింత దూకుడు



హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్‌ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో

మిగతా 12లో..

## జనవరి ఒకటి నుంచి భూ భారతి సేవలు

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): ధరణి పోర్టల్‌కు కాలం చెల్లింది. జనవరి ఒకటి నుంచి ధరణి స్థానంలో భూ భారతి సేవలు అందుబాటులోకి రానున్నాయి. డిసెంబర్ 31తో టెర్రాసిస్ గడువు ముగియనుంది. దీంతో జనవరి ఒకటి నుంచి నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ ద్వారా భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రానుంది. ఇప్పటివరకు ధరణి వివరాలు టెర్రాసిస్ ఏజెన్సీ నిర్వహించేది. ఆ సమాచారాన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్‌కు ట్రాన్సిట్ చేయనుంది టెర్రాసిస్ ఏజెన్సీ. దీంతో ధరణి మాటున

మిగతా 12లో..

## ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం

అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటల రాజేందర్

హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ

మిగతా 12లో..

# ఈడీ నోటీసులు

ఫార్ములా ఈ-రేసు కేసు.. కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

జనవరి 2, 3న విచారణకు పిలుపు

ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ

రేసింగ్‌లో డబ్బు చెల్లింపుతో నాకేం సంబంధం లేదు

ఒప్పందాల అమలు, డబ్బు చెల్లింపులలో నాకేం తెలియదు

హైకోర్టులో అఫిడవిట్ సమర్పించిన కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది. ఆర్థిక శాఖ రికార్డ్స్, హెచ్‌ఎండీఏ చెల్లింపుల వివరాలు, కంపెనీతో చేసుకున్న ఒప్పంద పత్రాలతోపాటు ఎఫ్ఐఆర్ కాపీని ఈడీకి అందజేసింది. పత్రాలను స్టడీ చేసిన తర్వాత నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది ఈడీ. మరోవైపు ఫార్ములా ఈ కారు రేసింగ్ వ్యవహారంపై హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌లో కీలక అంశాలను ప్రస్తావన చేసింది ఏసీబీ. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగించడంతో పాటు నేరపూరిత దుష్ప్రవర్తనకు కేటీఆర్ పాల్పడ్డాడని పేర్కొంది. కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేసినట్టు ప్రస్తావించింది. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు 55 కోట్లు బదిలీ చేశారని, దీనివల్ల హెచ్‌ఎండిఏ కోట్లు అదనపు భారం పడినట్టు ప్రస్తావించింది.

మిగతా 2లో..

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి

యువతకు హరీష్‌రావు పిలుపు

మెజ్‌ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి): యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.

చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## జమిలి జపంలో నిజాలు మరుగు !

రాజకీయాల్లో ఉత్థానపతనాలు సహజం. ఎన్నికల్లో గెలుపోటములు కూడా అంతే సహజం. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పలు పార్టీలు అలా లబ్ది పొందాయి. ఎపిలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా జగన్..అసమర్థ విధానాలతో ఓటమి చెందారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేక పోయారు. అయినా ఆయనలో ఆత్మపరిశీలన జరగడం లేదు. ఎందుకు ఓడామన్నది తర్కించడం లేదు. అయితే జనసేన అనూహ్యంగా ప్రజల్లో దూసుకుని వచ్చింది. ఇప్పుడు ఓ రకంగా ప్రత్యమా÷-నాయ నేతగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డిప్యూటి సిఎంగా సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు కూడా ప్రజల్లో మంచి పేరును తీసుకుని వస్తోంది. అలాగే తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెల్చుకోలేక పోయింది. ఇది కూడా ఆ పార్టీ అనుసరించిన మూర్ఖ నిర్ణయాల కారణంగానే అని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బిఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా నిస్తేజం పొందింది. అయితే ఆరుసీట్లతో బిజెపి పంటపండింది. ఇక దేశ రాజకీయాల్లోకి పరికిస్తే ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ కొంత పుంజుకోగలిగింది. విపక్షస్థాయికి ఎదిగింది. ఈ ఎన్నికల్లో అధికారం తమదే అని భావించినా..రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నమ్మిక కుదరలేదు. అయితే చెల్లి ప్రియాంక ను మాత్రం ఎంపిగా గెలిపించుకున్నారు. అలాగే ప్రతిపక్షనేత హోదాతో రాహుల్ ఓ పెద్దపదవినే అందుకునే అదృష్టం ఈ యేడాది కలిగింది. ఇకపోతేమరోమారు ప్రధాని పదవి చేపట్టిన మోడీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా గెలిచారు. అధికార పీఠానికి దూరమయినా..ఎన్డీఎ పక్షాల మద్దతుతో ప్రధాని కాగలిగారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. అందుకే బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అయినా దీనిని మోడీ కానీ, బిజెపి కానీ గుర్తించడం లేదు. మోడీ ఆర్థిక విధానాలు, జిఎస్టీ దాడులు ఇలాగా సాగితే జమిలి ఎన్నికలు పెడితే బిజెపి ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇలా రాజకీయ రంగం విషయాని కొస్తే 2024 కొందరికి మధురస్మృతులను మిగిలిస్తే.. మరికొందరికి ఎప్పటికీ మర్చిపోలేని అనుభవాలను నేర్పింది. అహంకారంతో వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ప్రజలు నాయకులకు రుచి చూపించారు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిదికాదనే సందేశాన్ని ప్రజలు ఇచ్చిన సంవత్సరంగా 2024 మిగిలిపోతుంది. అయితే ఇదే సందర్భంలో జమిలి ఎన్నికలపై ఈ యేడు కసరత్తు మొదలయ్యింది. జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అయినా..రాజకీయ సంస్కరణలు లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహించినా లాభం ఉండబోదు. ప్రధానంగా రాజకీయ నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరస్థులు రాజకీయంగా లబ్దిపొందుతున్న వేళ..అలాంటి వారు రాజకీయాల్లో అడుగిడకుండా చేయాలి. ఇకపోతే ఏటా ఎన్నికల్లో డబ్బు ప్రమేయం పెరిగిపోయింది. రాజీయాలను నల్లడబ్బు ప్రభావం చేస్తోంది. వ్యాపార వేత్తలు, చీకటి వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారు. గూండాలు, రైడీలు ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న భారత్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. ఏఎంత ఖర్చుపెట్టయినా ఎన్నికైతే అధికార పార్టీలోకి ఫిరాయించి డబ్బు సంపాదించవచ్చనే ధోరణి కనిపిస్తోంది. పార్టీ ఫిరాయింపులు విచ్చలవిడిగా మారయి. చట్టంతో అడ్డుకట్ట వేయలేకపోతున్నాం. అందుకే ఇక్కడి నుంచే సంస్కరణ మొదలు కావాలి. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా పార్టీ మారిన వెంటనే వారి సభ్యత్వం ఎవరి ప్రమేయం లేకుండా తక్షణం రద్దయిపోయేలా చట్టం లో సంస్కరణ రావాలి. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడమే సర్వరోగ నివారణి అంటున్న, మోడీ ముందుగా ఇలాంటి సంస్కరణు చేపడితే దేశంతో పాటు ప్రపంచం కూడా హర్షిస్తుంది. అలాగే వరుసగా గెలవడం అన్నది ఓ రికార్డుగా ప్రచారం చేసుకుంటున్నారు. అలా కాకుండా ఒక్కరికి రెండుసార్లు మాత్రమే అవకాశం అన్న చట్టం రావాలి. లేకుంటే గాంధీ కుటుంబం, కెసిఆర్ కటుఉంబం, చంద్రబాబు కటుఉం, లాలూ, ములాయం కుటుంబాలే రాజ్యమేలుతుంటాయి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు ఉ ండదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. కానీ జమిలి ఎన్నికలు జరిగినప్పటికి లోక్‌సభ, శాసనసభలు ముందే రద్దు కావనే గ్యారంటీ ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడితే ఏదైనా సాధ్యమే. ఎన్నికల్లో ధనబలం నిరోధించేలా, ఒక్కరే పలుమార్లు ఎన్నికయ్యేలా ఉన్న వెసలుబాటును తొలగించాలి. ఇలాంటి ఎన్నికల సంస్కరణలు తక్షణావసరం అని గుర్తించాలి. పారదర్శకమైన పాలనకు బాటలు వెయ్యాలంటే జమిలితో పాటే, ఎన్నికల విధానాన్ని సంస్కరించాల్సి ఉంది. లెక్కకు మించిన కుంభకోణాలతో కోటానుకోట్లు కొల్లగొట్టిన నేతలు చట్టసభల్లో శాసననిర్మాతలుగా మన కళ్లముందే నిలబడుతున్నారు. చట్టసభల్లో నేరచరితగలవారు, నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు 25 నుంచి 50 శాతానికి ఎగబాకారు. నేరస్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ముందుగా అడ్డుకట్ట పడాలి. అలాగే ఒక్కరే జీవితాంతం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయకుండా చూడాలి. చట్టసభల్లో నేరస్థులకు తావులేకుండా చేయాలన్న సుప్రీం సూచనలు శిరోధార్యం కావాలి. ఎన్నికల వ్యవస్థని సమూలంగా ప్రక్షాళించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే బలమైన అధికారం ఉన్న ఎన్నికల కమిషన్ రావాల్సి ఉంది. కఠినమైన ఎన్నికల సంస్కరణలు అమలు చేసి, ప్రజల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. అప్పుడే జమిలి ఎన్నికలకు వెళితే అర్థం ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం చేస్తున్న వారంతా నిజాయితీగా ఆలోచన చేయాలి. లేకుంటే ప్రజలు ఏదో ఒక సమయంలో వారికి వాతలు పెట్టడం ఖాయం.

# టెండర్లకు ఆహ్వానం

చేపట్టనున్నారు. అలాగే, సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి జిల్లా రాయగిరి వరకు 43 కిలోమీటర్లు వరకు రోడ్డు నిర్మించనుండగా.. మొత్తం 161.5 కిలోమీటర్ల పొడవు రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. ఈమధ్యే ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.



# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు



జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉ న్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

# ఈడీ నోటీసులు

అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దర్యాప్తును అడ్డుకోవడమేనని పేర్కొంది. కేటీఆర్ వేసిన పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. నుమతి పొందిన తర్వాతే కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపిన ఏసీబీ, రాజకీయ కక్ష, అధికారులపై ఒత్తిళ్లతో కేసు నమోదు చేశామనడం సరైనది కాదని ప్రస్తావించింది. ఫార్ములా రేసు వ్యవహారంలో మున్సిపల్ శాఖ ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు బిజినెస్ రూల్స్‌ను ఎందుకు ఉల్లంఘించారని అందులో వెల్లడించింది. ఎఫ్ఈఓకు చెల్లింపులు జరపాలని స్వయంగా కేటీఆర్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసింది. %ఖీ×=% నమోదు ప్రక్రియ ఆలస్యం అయినందున కేసు కొట్టివేయాలని కోరడం సరైందని కాదని పేర్కొంది. తీవ్రమైన అభియోగాలు ఉ న్నప్పుడు ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చని సుప్రీంకోర్టు ఆదేశాలు ఈ సందర్భంగా ప్రస్తావించింది ఏసీబీ. ఫార్ములా ఈ-కారు రేస్ కేటీఆర్ ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఏసీబీ నమోదు చేసు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ ఈ నెల 21న కేటీఆర్.. హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఆ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ చేపట్టిన ధర్మాసనం కేటీఆర్‌ను ఈనెల 30 వరకు అరెస్ట్ చేయికూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో విచారణను కొనసాగించవచ్చని హైకోర్టు పేర్కొంటూ కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ, పురపాలక శాఖ కార్యదర్శి దానకిశోర్‌లకు నోటీసులు జారీ చేసింది. ఇదే కేసుపై కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. కేసులో కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ను ఎత్తివేయాలని ఏసీబీ పిటిషన్ దాఖలు చేయగా.. కౌంటర్ దాఖలు చేయాలంటూ కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.

ఫార్ములా ఈ రేసులో ఏం జరిగింది? అని చూస్తే.. హైదరాబాద్‌లో నాలుగు సంవత్సరాలపాటు ఫార్ములా%-%ఈ రేసు నిర్వహణకు సంబంధించి ఎఫ్ఈవో, ఏస్ నెక్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి పురపాలక శాఖ 2022 అక్టోబర్ 25న త్రైపాక్షిక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నిర్వహించిన మొదటి ఫార్ములా%-%ఈ కార్ల రేస్ సెషన్%-%9 కు దేశవ్యాప్తంగా అభిమానులు వచ్చినా.. ప్రమోటర్ ఏస్ నెక్స్‌జెన్ సంస్థ ఆశించిన మేరకు ఆదాయం సమకూరలేదు. దీంతో ప్రమోటర్‌గా ఈ సంస్థ తప్పుకుంది. 2024 ఫిబ్రవరి 10న నిర్వహించాల్సిన రెండో దఫా సెషన్%-%10 ఈ%-%కార్ రేసు నుంచి హైదరాబాద్ పేరును తొలగించింది ఎఫ్ఈవో. అయితే నాటి మంత్రి కేటీఆర్, ఫార్ములా%-%ఈ నిర్వహణ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచుతుందని భావించి.. 2024 ఫిబ్రవరిలో కూడా హైదరాబాద్‌లోనే కార్ రేస్‌ను నిర్వహించాలని కోరారు. ప్రమోటర్ బాధ్యతలను నోడల్ ఏజెన్సీగా హెచ్ఎండీఏ చూసుకుంటుందని ఎఫ్ఈవోకు స్పష్టం చేశారు. ఈ మేరకు రెండో దఫా ఈ కార్ రేస్ కోసం 2023 అక్టోబర్‌లో ఎఫ్ఈవోతో పురపాలక సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. రేస్ నిర్వహణ కోసం రూ.100 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇందుకోసం హెచ్ఎండీఏ రూ.46 కోట్లను ఎఫ్ఈవోకు చెల్లించింది. విదేశీ కరెన్సీలో చెల్లింపులు చేసినందుకు 8 కోట్ల అదనపు పన్ను రూపంలో చెల్లించాల్సి వచ్చింది. దీనికి తోడు మరో కోటి పది లక్షల మేర.. ఫెడరేషన్ ఆఫ్ మోటర్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియాకు ట్రాన్స్ ఫర్ చేసింది హెచ్ఎండీఏ. ఇలా మొత్తం సుమారు 55 కోట్ల రూపాయల మేర హెచ్ఎండీఏ ఖజానా నుంచి ఖాళీ చేశారు. విచిత్రమైన విషయమేంటంటే.. ఒప్పందంలో హెచ్ఎండీఏ పాత్ర లేక పోవడం గుర్తించాల్సిన అంశం. డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా%-%ఈ రేసుపై ఆరా తీసింది. పురపాలక శాఖ ఒప్పందంలోని అంశాలను ఉల్లంఘించిందంటూ ఎఫ్ఈవో సెషన్%-%10ను రద్దు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఆర్థికశాఖ అనుమతి లేకుండా రూ.55 కోట్లను విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో అరవింద్ కుమార్ పురపాలక శాఖ నుంచి బదిలీ చేసింది. నిధుల చెల్లింపుల్లో జరిగిన ఉల్లంఘనలపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆయనకు ఇటీవల మెమో జారీ చేశారు. ఆ మెమోకు అరవింద్ కుమార్ వివరణ ఇస్తూ.. తాను ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని, అప్పటి మంత్రి కేటీఆర్ ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే చెల్లింపులు చేశామని పేర్కొన్నట్టు తెలిసింది. ఆ తర్వాత ప్రభుత్వం అనుమతినిస్తుందని చెప్పడంతోనే ఎఫ్ఈవోకు నిధులు విడుదల చేసినట్టుగా వివరణ ఇచ్చినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది.

కాగా ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో డబ్బు చెల్లింపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన హైకోర్టులో ఈరోజు అఫిడవిట్ సమర్పించారు. ఈ-కార్ రేసింగ్ కేసుపై ఏసీబీ విచారణ జరుపుతోంది. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్వాష్ పిటిషన్‌పై ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో కేటీఆర్ ఈరోజు రిప్లై ఇస్తూ అఫిడవిట్ దాఖలు చేశారు. ఒప్పందాల అమలు, డబ్బు చెల్లింపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఒప్పందం అమలులో విధానపరమైన అంశాలను చూసే బాధ్యత మంత్రిగా తనది కాదని తెలిపారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై పర్మిషన్‌కు సంబంధించి సంబంధిత బ్యాంకు చూసుకోవాలని అందులో పేర్కొన్నారు. ఫార్ములా ఈ-కార్ రేస్ ను ప్రమోట్ చేసే ముందు చెల్లింపులకు సంబంధించి లీగల్ ఇష్యూస్ హెచ్ఎండీఏ సంస్థ పరిగణనలో ఉంటాయన్నారు. అలాగే రూ.10 కోట్లు దాటే చెల్లింపులకు కేబినెట్ అనుమతి తీసుకోవాలని హెచ్ఎండీఏ నిబంధనల్లో లేదన్నారు. నగర, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఈ వ్యవహారాల్లో తనకు సంబంధం లేదన్నారు.

## మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ÷ారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

## తెలంగాణ నేతల సిఫార్సులకు నో

సానుకూలంగా స్పందించి వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. మీడియాలో అలా ప్రచారం జరుగుతోందని.. కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించకపోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ లీడర్ల లేఖలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.



# మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

**సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు**
**గతంలో మీరేరేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు**
**తాజాగా పివికి జరిగిన అవమానంపై సర్వత్రా చర్చ**
**మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం**
**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు**

న్యూఢిల్లీ,డిసెంబర్28(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోధ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లీలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్,




జరగలేదు. 1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా

రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉ టంకించారు. అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శు క్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు. ప్రధానిగా సింగ్ హయాంలో భారత్ ఆర్థిక అగ్ర రాజ్యం అయిందని, ఆయన విధానాలకు ఇప్పటికీ దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన తరగతుల మద్దతు లభిస్తోందని రాహుల్ గుర్తు చేశారు. కాగా, కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణిక్కం ఠాగూర్ 2016లో మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయి అంత్యక్రియల ఫుటేజ్‌ను పంచుకుంటూ, 'ఆ విధంగా ప్రవర్తించడం ఎంతో బాధిస్తోంది' అని అన్నారు. ప్రజల ఒత్తిడితోనే బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఒక స్మారకచిహ్నం నిర్మించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రకటించిందని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్సై

**జన్నారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్ ):**
జన్నారం యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, జన్నారం ఎస్ఐ గుండేటి రాజ




వర్ధన్ అన్నారు. శనివారం మధ్యాహ్నం జన్నారం పట్టణం పోలీస్ స్టేషన్లో, నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన జంగు సైరన్ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. సందర్భంగా ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నిరటి రాంప్రసాద్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వైపు చూడకుండా క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలలో ఉండాలని కోరుతున్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**జన్నారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్ ):**
జన్నారం .గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు



చేయాలని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. వారు మాట్లాడుతూ.. టోకెన్ సమ్మెలో భాగంగా శుక్ర, శనివారాల్లో సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నేడు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తామన్నారు.

## అయ్యప్ప ఆలయంలో లక్ష మంత్రార్చన

**బెల్లంపల్లి, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):**
బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం రోజున ఆలయ మండపంలో అయ్యప్ప స్వామి సహస్ర నామాల లోని ఒక మంత్రమైన ఓం వేట శాస్రే నమః అనే పదంతో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములతో లక్ష సార్లు ఈ మంత్రాన్ని 1.30 గంటల పాటు ఏక ధాటిగా విరామం లేకుండా నామ స్మరణ శ్లోకాలు పారాయణం చేశారు , ఈ





కార్యక్రమంలో పండితులు కుటుంబరావు , అనిల్ , కోటేశ్వర రావు, అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు సత్యం , రఘు , అనుదీప్, సాయి , రాజు, రాజేష్ ,స్థానిక భక్తులు పాల్గొన్నారు, అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నూరేండ్ల నా ఊరు గేయానికి కళాకారుల ఎంపిక

**జన్నారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్ ):**
జన్నారం మండల కేంద్రం లోని పి ఆర్ టీ యు భవన్ లో వరంగల్ శ్రీనివాస్ రాసిన నూరేండ్ల నా ఊరు గేయ కావ్యం అయిన "ఓయమ్మ నా పల్లె సీమ "అనే 243 చరణాల సుదీర్ఘ పాట ను పాడించాడానికి కళాకారులను ఎంపిక చేశారు.

ఈ నాటి కార్యక్రమా నికి దుందాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు అధ్యక్షత వహించగా వరంగల్ శ్రీనివాస్ ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. కార్యక్రమం లో సంగీత దర్శకుడు మల్లిక్ తేజ, జూపక శీను, ఉప్పులేటి నరేష్, కొండు జనార్దన్, లింగంపల్లి రాజలింగు, ముల్కల్ల మురళి, లావుడియా రమేష్ కొండుకూరి రాజు, ఆకుల నరసయ్య, పాల్గొన్నారు. కట్ట రాజ మౌళి, జక్కు భూమేష్ లు గేయ రచయిత శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని మంచేరియల్, నిర్మల్ మరియు ఆసిఫాబాద్ జిల్లాల నలుమూలల నుండీ ప్రముఖ కళాకారులు హాజరై పాటలు పాడి వినిపించారు.. ఈ ఓయమ్మ నా పల్లె సీమ " పాటను 243 మంది గాయని గాయకులచే పాడించి ఓ కొత్త ఒరేవడిని సృష్టించనున్నారు



## ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**కాగజ్‌నగర్ టౌన్ ,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక



గదుల ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సాధించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇండ్లలో విద్యుత్, త్రాగునీటి వసతి పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు నిరంతరం



పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా అధికారులు వివరాల నమోదులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయితీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు జరుపు కోవాలి

### ఇన్సిడెంట్ ఫ్రీ వేడుకల కోసం స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్, ఆకస్మిక వాహన తనిఖీ కు నిరంతరం పెట్రోలింగ్: జిల్లా డీసీపీ ఐపిఎస్ భాస్కర్

**బెల్లంపల్లి, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి)**
రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి



ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి డిసెంబర్ 31స్ట్ రాత్రి ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవడం కోసం ముందస్తు చర్యల్లో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలను మరియు ప్రధాన కూడలల్లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్, ఆకస్మిక వాహన తనిఖీలు మరియు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సాయంత్రం సమయం నుండి విసేబుల్ పోలీసింగ్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించడం జరిగింది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను



నూతన సంవత్సర వేడుకల కోసం బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని పిల్లలను బయటకు వెళ్లకుండా శ్రద్ధ వహించి వారిని పర్యవేక్షించి కుటుంబ సమేతంగా ఇంట్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోనెల చూడాలని డిసిపి సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి )**
ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని చాంబర్ లో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు



చేపట్టవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ త్రవ్వకాలను గుర్తించి, పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను కేవలం నిబంధనల మేరకు మాత్రమే సేకరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఆ నిర్మాణాల గుత్తేదారులకు తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆయా నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుక వివరాల నివేదికలను అందజేయాలని సూచించారు. నివేదికల ప్రకారమే ఆయా శాఖలో జరుగుతున్న నిర్మాణాలకు ఇసుక సరఫరా



చేయబడుతుందని, గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను కొనుగోలు చేయరాదని ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఇసుక అక్రమ తవ్వకాలను, రవాణాను అరికట్టాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు శంకరయ్య, అశోక్ కుమార్, సందీప్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి )**



భిక్షాటన నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని బాలల సంక్షేమ కమిటీ కార్యాలయాన్ని ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సందర్శించారు. జిల్లాలో కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, బాల్యవివాహాల నియంత్రణ, అనాధ బాలల గుర్తింపు, తదితర అంశాలపై సిడబ్ల్యుసి సభ్యులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జనవరి 01 నుండి బిక్షాటన నియంత్రించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భిక్షాటన నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలనీ సూచించారు.



పట్టణాలలోని ముఖ్య కూడలలో బిక్షాటన చేస్తున్నా వారిని గుర్తించి, పునరావాస కేంద్రాలను తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో భిక్షగాళ్లకు ఆశ్రయం, ఆహారం, విద్య, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించాలని తెలిపారు. భిక్షాటనను నియంత్రించేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. భిక్షాటనను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి బిక్షాటన నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు చేసిన, ప్రోత్సహించిన సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మురళి, సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పరిశీలన..

**దండేపల్లి, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి) :** దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామ చెరువు కబ్జాకు గురైందని పలువురు గ్రామస్థులు నీటిపారుదల శాఖ



ఎస్సీకి ఫిర్యాదు చేయడంతో ఇఈ రాము,డిఇ కుమార్ లు శనివారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఇ రాము మాట్లాడుతూ చెరువు కబ్జాకు గురైంది లేనిది రెవిన్యూ, సర్వే శాఖ గుర్తిస్తుందన్నారు.సర్వే నిర్వహించిన అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని వివరించారు. చెరువు పక్కన ఎఫ్టిఎల్ లో పట్టా ఉన్నా పట్టదారులు కేవలం సాగు మాత్రమే చేయాలని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
రామకృష్ణాపూర్ పట్టణంలోని అశోక్ నగర్ కి చెందిన ఆటోడ్రైవర్ రాజబాబు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆటో



యూనియన్ నాయకులు రాజబాబు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షులు ఎనగంటి సంపత్ మాట్లాడుతూ రాజబాబు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాక అంజయ్య, జనరల్ సెక్రటరీ జాడీ రవి, ముదిగంటి రాజిరెడ్డి, కోశాధికారి కొన్నత్ సీతారాం, చన్నెల సారయ్య, ఆటో యూనియన్ సభ్యులు ముల్కల నరసయ్య, పోతర వేణి శంకర్, మైకల్ రాజు, బచ్చు భాస్కర్, పైడిమర్రి అంజయ్య, ఆకుల వంశీ, అంజయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జిల్లాలో 206వ భీమా కోరేగావ్ శౌర్య దివస్ ని ఘనంగా జరుపుకోవాలి

**వాంకిడి, డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని 15 మండలాలోనీ అన్ని గ్రామాలలో జనవరి 01.2025 బుదవారం రోజు న బౌద్ధులు,అంబేద్కర్ వాదులు దళితులు 206వ భీమా కోరేగావ్ శౌర్య దివస్ ని ఘనంగా జరుపుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు, అశోక్ మాహుల్కర్, సమాజ్ క్రాంతి అగాడి అధ్యక్షులు దుర్గం తిరుపతిలు ఒక ప్రకటనలో కోరారు.1818 జనవరి 01న మహారాష్ట్ర లోని భీమా కోరేగావ్ యుద్ధం పూణేకి ఈశాన్యంగా 16 కి.మీ దూరంలో ఉన్న కోరెగావ్ గ్రామం సమీపంలో ఈ యుద్ధం జరిగింది. దాదాపు 500 మందితో కూడిన మహా ర్ సైన్యం పిశ్వల రాజుల 28000 సైన్యాన్ని విరోజితంగా పోరాడి అంత చేసిందని పిశ్వాల దురహంకారానికి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఈ యుద్ధం జరిగిందని నమ్ముతారు,అప్పటి పిశ్వ రాజ్యంలో జీవిస్తున్నా దళితులు పీష్వాకు తమ సేవలను అందించినప్పుడు, వారు "అంటరానివారు" అనే లేబుల్‌తో తిరస్కరించబడినందున ఇది మహర్ యొక్క ఆత్మగౌరవం కోసం జరిగిన యుద్ధం అని భావిస్తున్నారు. ప్రాచీన భారతదేశంలోని పీష్వాలు వర్ణ వ్యవస్థను అమలు చేశారు.దీనిని వ్యతిరేకించడానికి ఈ యుద్ధం జరిగిందని, దళితులు మరియు ఇతర అణగారిన వర్గాలకు ఇప్పుడు ఇది ముఖ్యమైన పుణ్యక్షేత్రంగా మారిందని, కోరేగావ్‌లో యుద్ధం జ్ఞాపకార్థం ఒక స్మారకాన్ని నిర్మించడం ద్వారా దళితుల చరిత్ర బయటపడిందని, ప్రతి సంవత్సరం జనవరి 1న,యుద్ధంలో పోరాడిన సైనికులకు నివాళులు అర్పించేందుకు వేలాది మంది ప్రజలు స్మారక చిహ్నాన్ని సందర్శిస్తారు.ఈ మహత్తరమైన శౌర్య దినాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని వారు అందులో పేర్కొన్నారు.

## డంపింగ్ యార్డ్ పరిశీలన..

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి )**
డంపింగ్ యార్డు నిర్వహణలో సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి నిర్మల్ లోని సమీపంలో డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి, పొడి చెత్తలను





వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని సూచించారు. సెగ్రిగేషన్ ప్రదేశంలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, పేపర్, తుక్కు, గాజు సీసా, అట్ట పెట్టెలను వేరువేరుగా విభజించి పునరువినియోగానికి వీలున్న చెత్తను వేరు చేసి ఉంచాలన్నారు. డంపింగ్ యార్డ్ ఆవరణలో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోజువారీగా డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, నిర్వహణ, సెగ్రిగేషన్, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ అధికారి బాలీడ్ అహ్మద్, నిర్మల్ గ్రామీణ తహసిల్దార్ సంతోష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూల్, డిసెంబర్ 28ప్రజా జ్యోతి:
బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలివేలుమంగ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు. ధనుర్మాసం





ప్రారంభమైనప్పటినుండి గత 12 రోజులుగా దేవాలయంలో ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారికి సుప్రభాతసేవా,తిరుప్పావై సేవా, అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమార్చన,పుష్పార్చన,మహా మంగళహారతి సేవలు వేదమంత్రోచనాలు తో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు,ప్రత్యేక నైవేద్యాలను అనంతరం విశేషంగా పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జయంతి శుక్ల, చక్రపాణి, సిబ్బంది బాబయ్య, వెంకటేష్,భక్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం కార్యకర్తను పరామర్శించిన నాయకులు

**నాగర్ కర్నూల్,డిసెంబర్ 28ప్రజా జ్యోతి:**
రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ సంఘం కార్యకర్త కొత్త శ్రీనివాసులును ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్,పొలిటికల్ జె ఎ సి జిల్లా అధ్యక్షుడు దాన్నోజు అరవింద్ చారి పరామర్శిచి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి



అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని కలిగించారు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి
### -జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 28ప్రజా జ్యోతి**
విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.శనివారం తెలకపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,





రాకుండా గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనకి నిర్వహించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి గదిలో ఆంగ్ల మాధ్యమంలో ఉపాధ్యాయురాలి బోధన ప్రక్రియను విద్యార్థులతో కలిసి విని కేజీబీవీ విద్యార్థులతో కలిసి భోజనం ఉపాధ్యాయుల బోధన పద్ధతులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల,పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయుల కృషి వల్లే ప్రభుత్వ పాఠశాలల విద్యా బలోపేతం అవుతుందని, ఆత్మసాక్షిగా పట్టుదలతో పని చేస్తే పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారి రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన అనేకమంది ఉన్నతమైన స్థానాలు అవరోధించారని ప్రస్తుతం ఉన్న పరిస్థితులు,ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు అదేవిధంగా విద్యార్థుల గొప్పతనాన్ని ప్రదర్శనల విద్యార్థుల ఫలితాలు అందరికీ తెలిసేలా ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసేలా చేయాలన్నారు.రానున్న పదవ తరగతి ఫలితాల్లో నాగర్కర్నూల్ జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాల్లో మెరుగుపరిచేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.డీఈఓ వెంట జిల్లా కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి,తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి లో ఉన్నారు.

# మా టీచర్లు మాకు కావాలంటూ కెజిబివి విద్యార్థినుల ధర్నా

**జడ్చర్ల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**
మా టీచర్లు మాకు కావాలంటూ శనివారం రోజు కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థినులు నియోజకవర్గం లోని నవాబుపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గల మైదానంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. సుమారు 20 రోజులుగా తమ పాఠశాల ఉపాధ్యాయులు ధర్నా చేస్తుండడం వల్ల తమకు పాఠాలు బోధించేవారు లేకుండా పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు సమీపిస్తున్న ఈ సమయంలో పాఠాలు బోధించకుంటే తాము ఎలా చదువుకోవాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికే పోర్షన్ చాలా వెనుకబడి ఉన్నామని, అధికారులు చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సత్ఫలితాలను ఇవ్వడం లేదని, ఇలాగే విద్యాలయంలో విద్యా బోధన కొనసాగితే తమ ఉత్తీర్ణత ప్రశ్నార్థకంగా మారుతుందని వారు కన్నీరు మున్నీరయ్యారు. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ఉపాధ్యాయుల డిమాండ్లను అంగీకరించి వారితో సమ్మె విరమణ చేయించి తిరిగి వెంటనే విధుల్లో చేరి తమకు



పాఠాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకపోతుండడం వల్ల తాము విద్యాలయంలో ఆవాసం ఉండలేకపోతున్నామని, తమకు ఎల్లప్పుడూ తోడు నీడగా వెన్నంటి ఉండే తమ ఉపాధ్యాయులు తిరిగి విధుల్లో చేరితేనే తాము ధైర్యంగా విద్యాలయంలో ఆవాసం ఉండగలుగుతామని వారన్నారు. విద్యార్థినులు పెద్ద ఎత్తున తరలివచ్చి మైదానంలో మూకుమ్మడిగా ధర్నా చేయడాన్ని గమనించిన మండల అధికార యంత్రాంగం వారితో ధర్నాను విరమింప చేసేందుకు అష్ట కష్టాలు పడ్డారు. అధికారులు ఎంత నచ్చజెప్పినా విద్యార్థినిలు చాలాసేపటి వరకు వారి మాటలు వినలేదు. తమ టీచర్లను తమ వద్దకు పంపితేనే ధర్నాను విరమిస్తామని మైదానంలో భీష్మించుకు కూర్చున్నారు. అనంతరం అధికారులు వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి సమ్మె చేస్తున్న వారి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసి సాధ్యమైనంత త్వరలో వారిని విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చి వారి ధర్నాను విరమింపజేసి తిరిగి కస్తూరిబాగాంధీ విద్యాలయానికి వారిని తరలించారు. దీంతో శనివారానికి విద్యార్థినుల ధర్నా సుఖాంతమైంది.

# నిరుద్యోగులపై పన్నుల భారం తగదు

### తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాకాల దరఖాస్తులపై జిఎస్టి ని ఉపసంహరించుకోవాలి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**
కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులపై పన్నుల భారాలు మోపడం తగదని,తక్షణమే ఉద్యోగ నియామకాల దరఖాస్తులపై జిఎస్టి వసూలు చేయడాన్ని ఉపసంహరించుకొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా వర్ధ0 సైదులు మాట్లాడుతూ.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక దరఖాస్తు ఫారాలపై జిఎస్టి ను వసూలు చేయడం సిగ్గుచేటన్నారు.అన్ని



వస్తువుల పైన పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వం ఆఖరికి నిరుద్యోగ యువతను కూడా వదలట్లేదన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిపిస్తున్నారని,కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలకు దూరం చేసేవిధంగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం, అప్పుడప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లపై దరఖాస్తులకు జీఎస్టీ ని విధించడం దుర్మార్గమని అన్నారు. అగ్నివీర్ తో సహా మిగిలిన ఉద్యోగ నియామకాల దరఖాస్తు ఫారాలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తుందని,ఉత్తరప్రదేశ్ లోని కళ్యాణ్ సింగ్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లోని పలు ఉద్యోగ ఖాళీల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ దరఖాస్తు ఫీజు తో పాటు దానిపై 18% జిఎస్టిని వేశారు. నోటిఫికేషన్ లో అన్ రిజర్వ్ ,ఓబిసి కేటగిరీల వారికి రూ1000,ఎస్సీ/ ఎస్టీలకు రూ600 దరఖాస్తు ఫీజు ఉండగా దానిపై జిఎస్టి 18 శాతం ఉంది. నిరుద్యోగ యువత పై అదనపు భారాలు మోపిన జిఎస్టిని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతపై జిఎస్టిని విధించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# దొంగలను పట్టుకున్న నారాయణపేట జిల్లా పోలీసులు

### అర్ధరాత్రి వేళ,తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్
### పాత నేరస్తుడి అరెస్ట్:డీఎస్పీ నల్లపు లింగయ్య.
### కేసు చేదించడంలో బాగా పనిచేసిన పోలీసులకు రివార్డు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్28:**
నారాయణపేట జిల్లా పరిధిలో అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న పాత




నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు.నారాయణపేట జిల్లా పరిధిలో గత కొంతకాలంగా మరికల్ నారాయణపేట దామరగిద్ద నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్, మక్తల్, కోస్గి తది తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన నేరస్తునికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డి.ఎస్.పి నల్లపు లింగయ్య పోలీస్ అధికారులతో కలిసి పత్రిక సమావేశం ఏర్పాటుచేసి నిందితుని వివరాలు వెల్లడించారు.నిందితుని వివరాలు: చాపలి భాస్కర్ తండ్రి మహదేవ్, వయస్సు : 35 సంవత్సరాలు , కులం : ముదిరాజ్ , వృత్తి :కూలీ, ఉట్కూర్ గ్రామం మరియు మండలం,నారాయణపేట జిల్లా, ప్రస్తుతం చంపాపేట, హైదరాబాద్. నిందితుని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు: 248 గ్రాముల బంగారం విలువ దాదాపు 19,40,000/- (పదొమ్మిది లక్షల నలభై వేలు )వెండి దాదాపు 1400 గ్రాములు విలువ దాదాపు 1,50,000/- (లక్ష యాభై వేల రూపాయలు), ఒక ఐరన్ రాడ్ ఒక క్యారీ బ్యాగ్ఊట్కూరు మండల కేంద్రానికి చెందిన చాపల భాస్కర్ తండ్రి పేరు మహాదేవ్ అనే వ్యక్తి పాత నేరస్థుడు. ఇతను గతంలో మక్తల్, ఊట్కూరు, మద్దూరు తదితర ప్రాంతాల్లో రాత్రిపూట ఇంటి తాళాలు పలగగొట్టి సొమ్ము దొంగిలించిన దొంగతనం కేసులలో అరెస్ట్ కబడి జైలుకు వెళ్ళినాడు. అదే క్రమంలో ఇతను గతంలో తన గొంతు కోసుకొని ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసినాడు. మహబూబ్నగర్ జైల్లో ఉండగా వైద్యం నిమిత్తం ఇతని పోలీస్ ఎస్కార్ట్ మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా ఇతను మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ నుండి 2018 ఆగస్టు 10వ తారీఖున పోలీస్ ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్నాడు.ఆ తర్వాత కొంతకాలం బెంగళూరులో ఉండి తిరిగి హైదరాబాద్కు వచ్చి అక్కడ కాటేదాన్ ఏరియాలో కొంతకాలం కూలీ పని చేసి అక్కడి నుండి హైదరాబాదులోని చంపాపేట్ ఏరియాలో గల సరస్వతి నగర్ లో నివాసం ఉంటున్నాడు.

ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నాడు. అతను తన ఖర్చులకి డబ్బులు సరిపోకపోవడంతో తిరిగి గత రెండు సంవత్సరాలుగా దొంగతనాలు చేయడం మొదలుపెట్టి నారాయణపేట, మరికల్, మక్తల్, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, బొమ్రాస్పేట్, పరిగి ఏరియాలలో చాలా దొంగతనాలకు పాల్పడినాడు. అదే క్రమంలో ఈరోజు తెల్లవారుజామున మరికల్లో దొంగతనం చేయడానికి రాగా వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకొని విచారించగా ఇతను నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గి కి సంబంధించిన దాదాపు 13 కేసులు రాత్రిపూట ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేయడం జరిగింది అని అట్టి దొంగతనాలకు సంబంధించి నిందితుని వద్ద నుండి మొత్తం సుమారు 284 గ్రాముల బంగారం, 1400 గ్రాముల వెండి మరియు అతని దొంగతనం చేయడానికి ఉపయోగించే ఒక ఐరన్ రాడ్ అతని బ్యాగును స్వాధీనం చేసుకొని నేరస్తుని రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు.ఇట్టి కేసులు చేదించడంలో బాగా పనిచేసిన మరికల్ సీఐ,కె.రాజేందర్ రెడ్డి, నారాయణపేట సిఐ,శివ శంకర్, మరికల్ ఎసై రాములు, నారాయణపేట ఎసై వెంకటేశ్వర్లు, అలాగే మరికల్ మరియు నారాయణపేట క్రైమ్ సిబ్బందిని అయిన ఎస్ రవీందర్ నాథ్, తిరుపతి రెడ్డి, లింగమూర్తి,అంజనేయులు, రాములు లను డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డ్ ఇవ్వడం జరిగింది.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి: సిపిఎం పార్టీ

**వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో అర్హులందరికీ ఇందిర ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు




గూడెం గ్రామ చరిత్రలో మొట్టమొదటిసారి ఏ రాజకీయ పార్టీ కూడా చేయని పేదల కోసం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అలాగే వృద్ధాప్య పెన్షన్ వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని భూమిలేని నిరుపేదాలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని నిబంధనలు లేకుండా కూలీ కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేకల ఆంజనేయులు .ఈ దీక్షలను ప్రారంభించారు .ఈ దీక్ష కార్యక్రమంలో పలువురు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు .ఎం వెంకటేష్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి .ఎం వెంకటయ్య గూడెం గ్రామ శాఖకార్యదర్శి. రంగన్న .జయమ్మ .చిట్టెమ్మ. మద్దమ్మ .ఆశమ్మ .సువర్ణ .లక్ష్మి దేవి. కుక్కన్న .గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# నో సండే నో హాలిడే: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### పేట మున్సిపాలిటీలో సర్వే తీరుపై అసహనం

### ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్28:**
ఈ నెల 29 సండే నో హాలిడే అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సర్వే సిబ్బంది కి తేల్చి చెప్పారు.నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 7, 8 వార్డులలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను శనివారం కలెక్టర్





పర్యవేక్షించారు.ముందుగా 8 వ వార్డు అశోక్ నగర్ లో పరిశీలనకు వెళ్లిన కలెక్టర్ సర్వే ఎందుకు వేగంగా చేయడం లేదని వార్డు ఆఫీసర్ ను ప్రశ్నించారు. సర్వర్ రావడంలేదని వార్డ్ ఆఫీసర్ చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా సరిహద్దులో గల కృష్ణ, మాగనూరు లాంటి ప్రాంతాలలో సర్వే సమస్య లేదని,జిల్లా కేంద్రంలోనే సర్వర్ ఎందుకు రావడం లేదన్నారు. కారణాలు చెప్పకుండా సర్వేను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వలస వెళ్లిన వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వారిని ఇక్కడికి రప్పించి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతాలలో సర్వేను ఉదయం 7 గంటలకు ప్రారంభిస్తే, మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు ఉదయం 10 గంటల తరవాతే సర్వేకు వెళ్తున్నారని, ఎవరెవరు ఎప్పుడు సర్వేకు వెళ్తున్నారో తాను ఆన్ లైన్ లో చూస్తూనే ఉన్నానని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుంచే సర్వే ప్రారంభించాలని, ఆ సమయంలో దరఖాస్తుదారులు అందుబాటులో ఉంటారని సర్వర్ సమస్య కూడా ఉండదని కలెక్టర్ తెలిపారు. వార్డుల వారీగా సర్వే రిపోర్ట్ ను చూసిన కలెక్టర్ పట్టణంలోని వార్డులలో సర్వే ఇంత నెమ్మదిగా జరుగుతుంటే మీరేం చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ సునీత పై అసహనం వ్యక్తం చేశారు. లోయెస్ట్ పర్ఫామెన్స్ ఉన్న వార్డు అధికారులకు మెమోలు జారీ చేయాలని కమిషనర్ ను ఆదేశించారు.అనంతరం 7 వ వార్డు పరిధిలోని భీమండి కాలనీలో కొనసాగుతున్న సర్వేన పరిశీలించిన కలెక్టర్ ఆ వార్డు సర్వే కేవలం 20 శాతం ఉండటంపై కమిషనర్,వార్డ్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగతా మున్సిపాలిటీల కంటే జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలోనే నెమ్మదిగా సాగుతుందని, వేగం పెంచాలన్నారు.ఈనెల 29 సండే అయినా.. నో హాలిడే అని రెండు రోజుల్లో సర్వే వంద శాతం పూర్తయ్యేలా చూడాలని కమిషనర్,సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్28:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం ఆమె





నారాయణపేట మండలంలోని లింగంపల్లి, కొల్లంపల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇళ్ళ సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సర్వేకు సర్వర్ సమస్య ఉంటుందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగ, ఆఫ్ లైన్ లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసుకొని తర్వాత ఆన్ లైన్ చేసుకోవాలని ఆమె సూచించారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో సర్వే మందకొడిగా సాగుతుందని, సర్వే నువ్వు వేగిరం చేసి నెలాఖరులోపు సర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒక అజాత శత్రువు

* దేశ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దిన గొప్ప ఆర్థిక వేత్త.
* నేడు భారత దేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది అంటే కారణం మన్మోహన్ సింగ్
* మన్మోహన్ సింగ్ కి భారత రత్నా ఇవ్వాలి
* కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం....ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి )** :ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒక అజాత శత్రువు అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ లాంటి మహనీయున్ని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు మన్మోహన్ సింగ్ గురించి పొగుడుతున్న తీరును చుస్తే ఆయన ఎంతటి మహానువంబావుడో తెలుస్తుందని తెలిపారు. దేశంలో అన్ని పార్టీల నాయకులు రాజకీయాలకు అతీతంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నారని అన్నారు. ఆర్బీఐ గవర్నర్ గా, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా దేశానికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలు ఎనలేనివని తెలిపారు. నేడు భారత దేశం ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థిక వేత్త అని కొనియాడారు. నీతి, నిజాయితీకి మారు పేరు మన్మోహన్ సింగ్ ని వెల్లడించారు. సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. అలాంటి మహనీయునికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారత రత్నా అవార్డు ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. భారత రత్నా అవార్డుకే గౌరవం తీసుకువచ్చే గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ ని తెలిపారు. మన్మోహన్ సింగ్ తో తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉందని, అయన ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ సమాజం మన్మోహన్ సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపల్సిన అవసరం ఉందని తెలిపారు. భారత దేశం ఒక గొప్ప మేధావిని, ఈ ప్రపంచం ఒక గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందని అన్నారు. సౌమ్యుడు, పరిణతి చెందిన మహనాభావుడు మన్మోహన్ సింగ్ కి బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. అలాంటి మహనీయుని అడుగు జాడల్లో మనందరం పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, నీల గట్టయ్య, బెలిదే వెంకన్న నూకల ఐలయ్య, గుజ్జరి రాజు, నీల శ్రీధర్, గడ్డమీది సురేష్, పోశాల కృష్ణ, గన్ను నరసింహులు, బెల్లెపు వెంకటస్వామి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో పోరాటాలు బలోపేతం చేయాలి




- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య

**మరిపెడడిసెంబర్28(ప్రజాజ్యోతి)** అమరజీవి కామ్రేడ్ పిట్టల దుర్గయ్య స్ఫూర్తితో మరిపెడ మండలంలో పోరాటాలు బలోపేతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు డిసెంబర్ 28న కామ్రేడ్ అమరజీవి పిట్టల దుర్గయ్య 14వ వర్ధంతి సభ మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అధ్యక్షతన పురుషోత్తమాయగూడెంలోని దుర్గయ్య జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపం దగ్గర సభ జరిగింది దుర్గయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు ఘనంగానివాళులర్పించారు సభలో వీరయ్య మాట్లాడుతూ మరిపెడ మండలంలో సాగునీరు ఎస్సారెస్పీ 60 డిబిఎం కాల్వ కోసం మరిపెడ మండలంలో రైతాంగాన్ని కదిలించి పోరాటాలు చేయడంలో ముందున్నారు నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతుండగా రైతుల్ని కదిలించి అరికట్టేందుకు పోరాడారు 2008 భూ పోరాటంలో పాల్గొని కేసులను భరించారు మరిపెడ మండల పార్టీ మండల కమిటీ సభ్యులుగా రైతు సంఘం మండల కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందించారు దుర్గయ్య స్ఫూర్తితో మండలంలోని నాయకులు కార్యకర్తలు ప్రజ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని వీరయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న, జిన్న లచ్చన్న, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత, నందిపాటివెంకన్న, దొంతు సోమన్న, అల్లి శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి దుర్గయ్య, రామన్న,బయ్య సురేష్,ఎర్ర వెంకన్న, ఎల్లమ్మ,కుటుంబ సభ్యులు పిట్టల శ్రావణ్,సునీత,పద్మ గ్రామ నాయకులు కంచు కంట్ల పిచ్చయ్య, అనసూయ,జయమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సన్నూరు దేవాలయంలో సీ.సీ. కెమెరా లు ఏర్పాటు

**రాయపర్తి, డిసెంబర్ 28 ,ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో శనివారం రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్. పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకువెంకటేశ్వర పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ అధ్యక్షత న మహిళలు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున కోలాటం, డి. జె తో ర్యాలీ నిర్వహించి స్వాగతం పలుకగా,ఎస్సార్ .అర్ .ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా లను ప్రారంభించినఎస్సార్. అర్ .ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.

ఈ కార్యక్రమం లో బి.ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎం .పీ.పీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మాజీ మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సు రేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మ ధు, మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, స్థానిక పార్టీ నాయకులు గూబ యాక మ్మ ఎల్లయ్య, గూబ అశోక్, గోస్ నాయక్, సామ్రాట్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

**టేకుమట్ల డిసెంబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్:** పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరుకున్నారు. శనివారం రోజు టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీ వారి ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు ముదిరాజ్ కులస్తులు గ్రామస్తులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈమహోత్సవ కార్యక్రమంలో ఇక్కడ పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలనలో మత్స్యకారులకు ఉపాధి మెరుపడిందని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,వైనాల రవీందర్,మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీనాయకులు బండ శ్రీకాంత్,కత్తి సంపత్, గట్టయ్య,గంధం సారయ్య, రామారావు,మహేందర్,కిరణ్,నరేష్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.







# బాధితునికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర బిక్షపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన ఎస్సార్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి,పీ. ఏ సి.ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర.

**టేకుమట్ల డిసెంబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులుబి. ఆర్.ఎస్ యూత్ నాయకులు చి:మేరుగు రాజేష్ చి:ల:సౌ:దివ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించి చిరు కానుక అందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.ఈకార్యక్రమం లో బి. ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,నరేష్, మాజీ వైస్ఎంపీపీ అయిలయ్య,మాజీ ఎంపీటీసీ లు వేంకటేశ్వర రెడ్డి,ఆది రఘు,మాజీ సర్పంచ్ రవీందర్,మాజీ కో ఆప్షన్ అబ్జల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి,ఎలుకటి రాజయ్య,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప పడిపూజ



**వరంగల్ సిటీ, ప్రజాజ్యోతి:** నగరంలోని రంగశాయిపేట శివారు నాయుడు పెట్రోల్ పంపు సమీపంలోని సత్యసాయి నగర్ లో ప్రముఖ సామాజికవేత్త, వ్యాపారి, దివ్య చికెన్ సప్లయర్స్ యజమాని కోన్రెడ్డి నవీన్ రెడ్డి నివాసంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. స్వామి శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. అంటూ మాలదారులు అయ్యప్ప స్వామిని మనసారా వేడుకున్నారు. వేద బ్రాహ్మణులు వెలిదే అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పదునేట్టాంబడి అయ్యప్ప స్వామి పడిపూజను వైభవంగా జరిపించారు. సుందరంగా అలంకరించిన 18 మెట్లపై జ్యోతిని వెలిగించి శరణం శరణం అయ్యప్ప అంటూ స్వామిని కొలిచారు. దీంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. బిజెపి సీనియర్ నాయకులు, ఉద్యమకారులు కొల్లూరి యోగానంద్ గురుస్వామి, ఆధ్వర్యంలో ఆలకించిన అయ్యప్ప భక్తి భజన గీతాలకు స్వాములు మరియు భక్తులు మైమరిచిపోయారు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగపురి రాజలింగం గౌడ్, జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవికుమార్, నాయకులు కర్నె రవీందర్, కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, కత్తి ఎల్లాగౌడ్, దామరకొండ కర్ణాకర్, వాగ్బాట యోగ సంఘం సభ్యులు నిరంజన్ రెడ్డి, మోహన్, కరుణాకర్ కన్నయ్య, రాంబాబు, శ్రీధర్, పాల రంజిత్, మనోహర్, పవన్, భవిత్, మనోజ్ కుమార్, ఆర్ వై ఎఫ్ సభ్యులు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో సుమారు 200 మంది అయ్యప్ప మాలదారులు, రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరికీ పెద్దమ్మతల్లి ఆశీస్సులండాలి

* మాజీ ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల డిసెంబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని పంగిడిపల్లి గ్రామ ముదిరాజ్ సోదరులు ఘనంగా నిర్వహిస్తున్న ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్.ఎస్.మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,నరేష్, మాజీ వైస్ ఎంపీపీ అయిలయ్య,మాజీ ఎంపీటీసీ లు వేంకటేశ్వర్ రెడ్డి,ఆది రఘు, మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ కో ఆప్షన్ అబ్జల్, సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి,పెరిక నర్సింగరావు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేవేందర్ ముదిరాజ్ సోదరీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి ప్రహరీ గోడ పనులకు ప్రారంభోత్సవం



**రాయపర్తి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి కి ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఎస్సార్.అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి, అనంతరం అక్కడ వచ్చిన ముదిరాజ్ లకు అన్నదానం చేసినఎస్సార్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు.పరుపటి శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమం లో బి.అర్.ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సార్ .అర్. ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.ముదిరాజ్ కుల సంఘము పెద్ద మనిషి బోయిని కొమురయ్య, సర్పంచ్ బోయిని కుమార్, ఉప సర్పంచ్ ఈర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని చిన్న కుమార్, మాజీ ఉప సర్పంచ్ బాధ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో టోకెన్ సమ్మెలో పాల్గొన్న పంచాయతీ ఉద్యోగులు

*రెండో రోజు టోకెన్ సమ్మె

**బచ్చన్నపేట, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఉద్యోగుల చేపట్టిన టోకెన్ సమ్మె రెండో రోజు శనివారం కూడ కొన సాగింది. ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది హాజరై సమ్మెలో పాల్గొన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. ప్రభుత్వం జీవో 51 ని రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, అర్హులైన కారోబార్లు, బిల కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నేతలు కొమురెల్లి శ్రీనివాస్, తేలుకంటి మురళి, ప్రబాకర్, శ్రీనివాస్, అన్వర్, రాజు, బాబుగౌడ్, లలిత, శ్యామల, ఆశోక్, దయాకర్, కిష్టయ్య, అంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిబ్బంది అందరూ కలిసి కలెక్టరేట్ ముట్టడికి తరలివెల్లారు.



# అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలి

* ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాంపాంగు యశ్వంత్

**మరిపెడ,డిసెంబర్28(ప్రజాజ్యోతి)** అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుల ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాంపాంగు యశ్వంత్ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సమావేశంలో వారు మాట్లాడుతూగత ముప్పై ఏళ్లుగా నష్టపోతున్న మాదిగలకు,మాదిగ ఉపాకులాలకు ఎస్సీవర్గీకరణ చేసి న్యాయం చెయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నీ డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోని బ్లిల్ పాస్ చెయ్యాలని కోరుతున్నాం,జనవరి 27 జరగబోయే కోటి గొంతులు-లక్ష డప్పులు కార్యక్రమాన్నికి మంద కృష్ణ పిలుపు మేరకు మాదిగలు అందరూ అధిక సంఖ్యలో సభను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్లకొండ బాబు, వడ్లకొండ వెంకన్న,రాంపొంగు బిక్షం,రాంపొంగు బాలరాజు, వల్లవుల కొమరమళ్ళు యాదవ్,వడ్లకొండ గౌతమ్,వ డ్లకొండ రవీందర్,మందుల నాగేష్,గంట ఉమీన్,వడ్లకొండ శ్రీను పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



**రాయపర్తి ,డిసెంబర్ 28, ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం,దరియా తండా గ్రామానికి చెందిన తేజవత్ అనిత,గత కొద్దిరోజుల క్రితం,అనారోగ్యంతో భాధపడుతూ మెరుగైన వైద్య చికిత్సల కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోగా, ముఖ్యమంత్రి సహాయనిది కింద మంజూరైన చెక్కును లబ్ధిదారులైన అనిత కు అందజేసిన దరియా తండా గ్రామ పార్టీ నాయకులు తేజావత్ సంతోష్ నాయక్, తేజావత్ బావు సింగ్ నాయక్,తేజావత్ సోమన్న నాయక్,దేవెందర్ నాయక్, తేజావత్ రాజేందర్ నాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రికెట్ క్రీడల్లో నైపుణ్యతను పాటించాలి

* ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి.
*ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్.




**రాయపర్తి, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ ప్రగతి స్కూల్ ఆవరణలోశనివారం బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి సహాయ సహకార సారథ్యంలో నిర్వహిస్తున్న రాయపర్తి క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎస్సార్ .అర్ .ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో బి.అర్.ఏస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, స్థానిక మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మండల పార్టీ నాయకులు ముద్రబోయిన సుధాకర్, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, ఐత రవి, ఎండీ మన్నాను,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):** మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన కొల్లిపాక తిరుమలేష్ అనారోగ్యంతో జనగామ ఏరియా ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఆటోవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన తిరుమలేశును ఆర్థికంగా ఆదుకున్నందుకు గాను వారి కుటుంబ సభ్యులు శివకుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు అతని వెంట చెవిటి శ్రీకాంత్, బింగి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర 'శిక్ష'..మాకేదీ రక్ష!

## విద్యార్థి భవిష్యత్తుకి ..శిక్ష!

## మా టీచర్లు మాకు కావాలి

## కస్తూర్బా పాఠశాల విద్యార్థుల ఆవేదన

## మా పనులు చేయొద్దు మా పొట్ట కొట్టొద్దు ఉపాధ్యాయులు ఆందోళన

## దివ్యాంగుల భవితపై నీలినీడలు

**గరిడేపల్లి,డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**
మా టీచర్లు మాకు కావాలంటూ గరిడేపల్లి కస్తూర్బా పాఠశాల (బాలికల) విద్యార్థులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు.కస్తూర్బా పాఠశాలలో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధ్యాయులు గత 18 రోజులుగా నిర్వహిస్తున్న స్వయం



శిక్షా అభియాన్ ఉద్యోగుల ధర్నాలో పాల్గొంటున్నారు. విద్యార్థుల బోధనకు అంతరాయం కలగకుండా జిల్లా విద్యా అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి ఛత్రు నాయక్ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా కస్తూర్బా పాఠశాలకు డిప్యూటేషన్ చేస్తూ తరగతులు నిర్వహించేలా చేస్తున్నామన్నారు. అయితే తమ టీచర్లు తమకు కావాలంటూ మెస్ వర్కర్లు,వాచ్మెన్ తప్ప తమను రాత్రి సమయాల్లో చూసుకోవడానికి క్లాస్ టీచర్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

### దివ్యాంగుల భవితపై నీలినీడలు

వివిధ రకాల లోపాలతో జన్మించిన దివ్యాంగులకు తర్ఫీదునిచ్చేందుకు ఏర్పాటు చేసిన భవిత కేంద్రాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ భాష



నేర్పించడం,వినికిడి శిక్షణ,ఫిజియోథెరపీ వంటివి చేయించడం ద్వారా దివ్యాంగులు క్రమంగా లోపాలను అధిగమించేలా చేయడం ప్రధాన ఉద్దేశం.. సిబ్బంది ఈ నెల 10 నుంచి సమ్మె చేపడుతుండటంతో ఆయా కేంద్రాలు మూతపడి దివ్యాంగులు సేవలకు దూరమవుతున్నారు.సమ్మె ఎప్పటికి పూర్తవుతుందో..? కేంద్రాలు ఎప్పుడు తెరుచుకుంటాయోనని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తమ యొక్క ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని సమ్మె చేయడం జరుగుతుంది.సమ్మెలో భాగంగా %+ూ%, కాపీ వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు.మా పనులు చేయొద్దు మా పొట్ట కొట్టొద్దంటూ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావటం లేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని గరిడేపల్లి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలకు ఉపాధి శిక్షణ

**గరిడేపల్లి,డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**
కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) గడ్డిపల్లి ఆధ్వర్యంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే) ప్రోగ్రాం లో భాగంగా మల్లారెడ్డి విశ్వ విద్యాలయం హైదరాబాద్ కు చెందిన విద్యార్థినిలు మహిళలకు ఉపాధి శిక్షణ కలిపించారు. మహిళా సాధికారతలో భాగంగా ఇంట్లో ఉండే మహిళలు కూడా ఉపాధి



కల్పించుకునేలా జామ్ మరియు లెమనైడ్ తయారీ విధానం గురించి కె.వి.కే సైంటిస్టులతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికే సైంటిస్టులు ఎన్.సుగంధి, టీ.మాధురి,విద్యార్థినిలు చంద్రకళ,మాలతి,కళ్యాణి రమాదేవి,జయమ్మ,రజిత తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం కార్మిక లోకానికి తీరని లోటు

### సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న

**నడిగూడెం, డిసెంబర్ 28 ,ప్రజా జ్యోతి:**
భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం రాజకీయ రంగానికే కాకుండా కార్మిక వర్గానికి కూడా తీరని లోటు అని సిఐటియు మండల కన్వీనర్



మల్లెల వెంకన్న అన్నారు.నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికమాన్యం కారణంగా దేశం అధోగతి వైపు నడుస్తున్న సందర్భంలో తన మేధాశక్తితో కొద్ది రోజుల్లోనే దేశాన్ని పురోగమన వైపు నడిపారని పాలకులు ఆయన వారసత్వాన్ని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిమట నాగరాజు గంటేపంగు వెంకన్న,దున్నా వెంకటమ్మ,అనిల్, దున్నా సురేష్, పి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలి

## గ్రామంలోచేపట్టే అన్ని పనులు నాణ్యతతో ఉండాలి

## డిఎల్పిఓ లు ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించాలి

## జనవరి 15లోగా పన్ను వసూలను పూర్తి చేయాలి

## నెల 31 నాటికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీటిపై పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ఆదేశించారు. శనివారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో పారిశుద్ధ్యం, తాగునీరు, తదితర అంశాలపై ఎంపిఓలతో సమీక్షించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. గ్రామం తో పాటు, అన్ని ప్రభుత్వ సంస్థల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని చెప్పారు. ప్రతిరోజు శానిటేషన్, తాగునీటిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ రెండు అంశాలతో పాటు, గ్రామాలలో తప్పనిసరిగా చేయాల్సిన పనులను తూ.చా తప్పకుండా చేయాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎంపీ ఓలు విధులకు గైర్హాజరు కావద్దని, ఒకవేళ గైర్హాజరైనట్లయితే వారి సర్వీస్ ను డైస్ నాన్ కింద పరిగణిస్తామన్నారు. గ్రామంలోచేపట్టే అన్ని పనులు నాణ్యతతో ఉండాలని చెప్పారు. డివిజనల్ పంచాయతీ అధికారులు వారి పరిధిలో గ్రామ పంచాయతీలకు సంబంధించి పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా అన్ని అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, జిల్లా స్థాయి వరకు సమస్యలు తీసుకురావద్దని చెప్పారు. గ్రామపంచాయతీలలో జనవరి 15





లోగా పన్నువసూళ్లను పూర్తి చేయాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 31 నాటికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి మురళి, హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎంపీఓలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్జిదారుల జాబితాను రూపొందించాలి

## లబ్ధిదారుల జాబితా పూర్తి పారదర్శకంగా ఉండాలి

## ఈ విషయంలో తహసీల్దార్లదే కీలక పాత్ర: కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్జిదారుల జాబితాను సిద్ధంగా ఉన్న ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు తహసిల్దార్లు జాబితా రూపొందించాలని చెప్పారు. లబ్ధిదారుల జాబితా పూర్తి



పారదర్శకంగా ఉండాలని, ఈ విషయంలో తహసీల్దార్లదే కీలక పాత్ర అని, ఈ కసరత్తును పూర్తి సాఫీగా నిర్వహించాలని, ఏలాంటి ఫిర్యాదులు లేకుండా జాబితా తయారు చేయాలన్నారు. ఇదివరకే నిర్మాణాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. ముఖ్యంగా ఇండ్లకు విద్యుత్తు, తాగునీరు, రోడ్లు, తదితర మౌలిక సదుపాయాలపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేసిందని, ఇందుకు సంబంధించి త్వరితగతిన సౌకర్యాలు కల్పించి నిర్మాణాలు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. గతంలో ఇళ్లపట్టాలు పొందిన వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇంద్రమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా ఇల్లు నిర్మించుకునేందుకు వివరాలు ఇస్తున్నారని, అలాంటి వాటికి సంబంధించి మరోసారి రెవెన్యూ అధికారులు ఇంటి సైట్, సర్వే నంబర్ తో సహా విచారణ చేయాలని, గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాల పరిస్థితులపై నివేదిక తయారు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ తిరుపతయ్య, ట్రాన్స్కో ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఆయా ఇంజనీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.



రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తి, లబ్ధిదారుల జాబితా తయారీపై అధికారులు దృష్టి సారించాల్సిందిగా ఆమె ఆదేశించారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై గృహ నిర్మాణ,పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో కనీసం రెండు లేదా మూడు మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని తెలిపారు. అలాగే పూర్తయి ప్రారంభానికి

# గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

## వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న

**నార్కట్ పల్లి డిసెంబర్ 28( ప్రజా జ్యోతి)**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు



చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికులు జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా రెండోవ రోజు జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ టోకెన్ సమ్మె సందర్భంగా నార్కట్ పల్లి మండల కేంద్రంలో సమ్మె రెండవ రోజు నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతు చాలీచాలని వేతనాలతో అర్ధ అకలితో కార్మికులు పనిచేస్తున్నారని నెల నెలకు వేతనాలు రాకుండా పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలొ అధ్యక్షులు మంద ఎల్లయ్య, నాయకులు కల్లూరి యాదగిరి, చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్, దండు రవి, బుల్లెదు సైదులు, దండు నాగరాజు, మాడగొని సైదులు, గంధం కృష్ణ, కురం యాదయ్య, చేపూరి యాదయ్య, ఎటుకూరు ఎల్లమ్మ, కొత్తూరు శంకరమ్మ మంద మల్లమ్మ, లింగాల యశోద, దండు ఈదమ్మ, రమణ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఈకే పేటలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి:**
నడిగూడెం మండలంలోని ఈకే పేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాల నమోదు సర్వే కొనసాగుతుందని పంచాయతీ కార్యదర్శి వెంపటి శోభన్ బాబు తెలిపారు.ప్రజా పాలనలో భాగంగా గ్రామానికి చెందిన 278 మంది ఇళ్ల కొరకు



దరఖాస్తు చేసుకున్నారని వారి వివరాలను యాప్ లో నమోదు చేస్తున్నామని శనివారం వరకు 248 మంది దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేశామని. రెండు మూడు రోజుల్లో యాప్ నమోదు కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. సర్వేలో మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## మాదిగ కళామండలి మండల అధ్యక్షుడుగా దున్న అభిమన్యు ఎన్నిక

**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి:**
తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై మహాజన నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, కళానాయకుల కవాత్ రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ ఏపూరి సోమన్న అధ్యక్షతన వచ్చే ఫిబ్రవరి 3 న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు,వెయ్యి గొంతుకల కవాతు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళాకారుల కవాతు కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పల నాగార్జున కోరారు. శనివారం నడిగూడెంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



కమ్యూనిటీ భవనం నందు ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోషే అధ్యక్షతన జరిగిన మాదిగ కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ అమలు చేసేంత వరకు రాష్ట్రంలో ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం మాదిగ కళామండలి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దున్న అభిమన్యు, ఉపాధ్యక్షులుగా యాతాకుల రాజేష్, ప్రధాన కార్యదర్శిగా కాంపాటి వేణు, సహాయ కార్యదర్శిగా లంజపల్లి భాను, గౌరవ అధ్యక్షులుగా దున్న శ్రీను, గౌరవ సలహాదారులుగా పాతకోట్ల నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా వంశి, అరవిందు, సందీప్, రాజు, నాని, లక్ష్మణ్, శ్రీను లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ లు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దున్న ప్రవీణ్, శ్రీకాంత్,రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కల సాకారం చేసిన నేత డాక్టర్ మన్మోహన్ సింగ్

### మహిళా రాష్ట్ర కో ఆర్డినేటర్ సిద్దుల పద్మ

**భువనగిరి డిసెంబర్ 28(ప్రజాజ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో మహిళా,కాంగ్రెస్, స్టేట్ ఇన్చార్జి కోఆర్డినేటర్,ఎక్స్ జెడ్పిటిసి,నీలం పద్మ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ



ప్రధాని,మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాయితీకి,నిరాడంబరతకు మారుపేరైన,డా,మన్మోహన్ సింగ్ కు తెలంగాణ రాష్ట్రానికి అవినాభావ సంబంధం ఉందని ఆరు,దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కల నెరవేర్చిన మహానుభావుడని అన్నారు.ఆయన తెలంగాణ రాష్ట్రం, ఏర్పాట్లు ఎన్నో అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన మాట, నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఎన్ని కష్టాలైనా ఓర్పుతో సహించి ప్రజలకు తెలంగాణ,రాష్ట్రం ఇచ్చిన గొప్ప మహనీయుడు మన్మోహన్ సింగ్ అటువంటి వ్యక్తి కి తెలంగాణ ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని అన్నారు.అలాగే మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల మాట్లాడుతూ,దేశ ఆర్థిక బలోపేతానికి పునాదులువేసిన మన్మోహన్ సింగ్,కఠిన నిర్ణయాలు తీసుకో వడంలో సిద్ధహస్తులని ఆయన నేతృత్వంలో, పదేళ్ల యూపీఏ ప్రభుత్వం హయాంలో ఉపాధి హామీ పథకం సమాచార హక్కు,చట్టం ఉపాధి హామీ చట్టం ఆధార్ కార్డు గ్రామీణ ప్రజల కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్,జాతీయ ఆహార భద్రత చట్టం విద్యా హక్కు చట్టం రైతు రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టింది.వంటి పలు విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని అలాంటి మహనీయన్ని కోల్పోవడం చాలా బాధాకరం.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మహిళా కాంగ్రెస్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు స్వరూప రజిత, లక్ష్మి,నీరజ,స్వాతి పద్మ లక్ష్మి,తార తదితరులు పాల్గొన్నారు.

# మానాయకుంట గ్రామంలో ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు

**అడ్డగూడూరు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**
డిసెంబర్ 30న నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1917లో రష్యాలో జరిగిన మహా విప్లవం స్ఫూర్తితో మన దేశంలోని యువకులు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు నిర్ణయించి1925 డిసెంబర్ 26న మన దేశంలో కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగిన వారు దేశ నలుమూలల నుండి కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారు.ఆనాటి నుండి నేటి వరకు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలు చేసి కార్మిక కర్షక శ్రమజీవుల కొరకు ఎన్నో మహాతర పోరాటాలు సుదీర్ఘమైన పోరాటాలతో స్వతంత్ర తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్లో పనిచేసింది తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా హైదరాబాద్ సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలుకొట్టి భారత యూనియన్ లో వీలినం చేయటంలో ప్రధాన పాత్ర వహించింది అని అన్నారు. సిపిఐ పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30వ తేదీన నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ వెంకటయ్య సిపిఐ గ్రామ శాఖ నాయకులు ఎడ్ల వెంకటయ్య,చిర్రబోయిన ఆవిలమల్లు,తీగల సైదులు,చిప్పలపల్లి వంశీ కుమార్,గ్రామస్తులు కొమ్మనబోయిన మధు,తీగల ఉషాన్ బోడ అంజయ్య,బోడ చిన్న వెంకయ్య, ఉప్పుల సైదులు,కడారి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



**నాగిరెడ్డిపేట్ డిసెంబర్28(ప్రజాజ్యోతి)** సీఎం కప్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు అర్చన,అభిలాష్ లు ఎంపికైనట్లు పీడీ సబాత్ కృష్ణ తెలిపారు.ఇటీవల జరిగిన సీఎం కప్ మండల స్థాయితో పాటు బిక్కనూరు లో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ విభాగంలో వీరు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఈ నెల 31.12.2024 నుండి 02.01.25 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటిల్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు.పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాం రెడ్డితో పాటు ఉపాధ్యాయులు బృందం ప్రశంసించారు.అలాగే రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికవ్వాలని,తద్వారా పాఠశాలకు, మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



**రెంజల్, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శనివారం రోజున ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వంటశాల లోని వంట సామాగ్రిని పరిశీలించి వంట సామాగ్రి విషయంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని ఆరా తీసి నాణ్యాతమైన భోజనాన్ని మేను ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాధవరావు మృతి ప్రజా హక్కులకు తీరనిలోటు సిపిఎం సంతాపం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మానవ హక్కుల వేదిక నాయకులు న్యాయవాది గొర్రెపాటి మాధవరావు గారు గుండెపోటుతో ఈరోజు ఉదయం మరణించినందున ఆయన మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది. ఆయన మృతదేహం పైన పూలదండ వేసి నివాళులు అర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల పట్ల అంకిత భావంతో పనిచేసిన మాధవరావు గారు అనేకమంది అభాగ్యులకు న్యాయవాదిగా బాసటగా నిలిచి వారి పక్షాన పోరాటం చేయటంతో పాటు పాలకులు ,యాజమాన్యాలు పేదల పట్ల, కార్మికుల పట్ల చేసే అన్యాయాలకు వ్యతిరేకంగా కోర్టులో తన వాదనలను వినిపించి రక్షణ పోరాటం చేశారని అటువంటి మానవతావాది అకస్మాత్తుగా చనిపోవడం ప్రజా హక్కులకు, ఉద్యమాలకు తీరని లోటని ఆయన అన్నారు వారి మృతికి సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేష్, మరియు నాయకులు రామ్మోహన్రావు, సిర్ప లింగం, ఈవీఎల్ నారాయణ, అనసూయమ్మ, కటారి రాములు తదితరులు ఉన్నారు.

## శ్రీ కాలభైరవ స్వామి హుండీ లెక్కింపు



**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి, రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న మహా పుణ్య క్షేత్రం,శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం లో శనివారం దేవస్థానం యొక్క హుండీలలో 4,72,446/- రూపాయలు లెక్కింపు జరపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీరామ్ రవీందర్, కార్యనిర్వహణ అధికారి ప్రభు, ఇసన్నపల్లి మరియు రామారెడ్డి మహిళా సేవా సమితి భక్తులు, ఆలయ సిబ్బంది. జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, అర్చకులు శ్రీనివాస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కలిసిన

### తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు అఖిల్ రావు

**తాడ్వాయి డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు అఖిల్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కొన్ని సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ యూత్ అధ్యక్షులు ,యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని బలంగా గెలిపించాలని ఎమ్మెల్యే మదన్మోహన్ యూత్ అధ్యక్షులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, అశోక్ రావు, మైపాల్, శేఖర్, చిరంజీవి ,భరత్ రావు, శ్రీకాంత్ ,గ్రామాల యూత్ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై అమాలీల నిరువధిక సమ్మెకు నోటీస్




**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28( ప్రజా జ్యోతి);** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై హమాలీ. ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై అమాలి జిల్లా అధికారి బిక్షపతి నిర్వాదిక సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు మాట్లాడుతూ, ఈనెల 18వ తేదీన సివిల్ సప్లై హమాలీలు సివిల్ సప్లై కమిషనర్ ఆఫీస్ ముందు హైదరాబాదులో ధర్నా నిర్వహించి నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా సివిల్ సప్లై హామీలకు జీవో ఇవ్వాలని రెండు సంవత్సరాలకు ఓసారి ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని మహిళా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని పెరిగిన ధరలు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు గత ప్రభుత్వము ఈ ప్రభుత్వం సంవత్సరం అవుతున్న పెంచలేదని రాష్ట్రవ్యాప్తంగా ఒకటవ తారీఖు నుండి జనవరి నుండి నిర్వాధిక సమ్మెకు వెళుతున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ అన్నారు. నిరుపేదలకు అందించే రేషన్ బియ్యాన్ని ప్రభుత్వము నిరుపేదలపై ఎలాంటి ప్రేమ లేదని నిరుపేదలపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే వెంటనే హమాలీల ఎగుమతి దిగుమతి రేట్లు పెంచి వెంటనే జీవో ఇవ్వాలని ఆయన అన్నారు. జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. జిల్లాలో అనేక సంవత్సరాలు అవుతున్న హమాలీల సొంతగోదాం లేక కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఒకటో తారీకు జనవరి నుండి నిర్వాధిక సమ్మెకు వెళ్లడం జరుగుతుందని, జిల్లా అధికారులకు తెలియజేశారు .

ఈ కార్యక్ర మంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ ఉపా ధ్యక్షులు ఎల్ దశరథ్, బాజీ మైపాల్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఎమ్మెల్యే సిఫార్సు లేఖల అనుమతిపై హర్షం

### కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ వై నాయకులు ఒజ్జల శ్రీనివాస్



**మెట్ పల్లి, డిసెంబర్ 28,ప్రజా జ్యోతి :** తెలంగాణ ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను టీడీపీ బోర్డు త్వరలోనే అనుమతిస్తామని టిటిడి బోర్డు తెలుపడం హర్షనీయమని బిఆర్ఎస్ వై నాయకులు ఒజ్జల శ్రీనివాస్ తెలిపారు. గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు సిఫార్సులేటర్ల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనానికి అనుమతి కల్పించడం లేనందున తెలంగాణ నుంచి నిత్యం లక్షలమంది భక్తులు దర్శనం చేసుకుంటారని దీంతో రాష్ట్రం నుంచి టీటీడీ కి అధిక ఆదాయం సమకూర్తుంది అని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు సిఫార్సులు లెటర్స్ అనుమతించాలని టిటిడి చైర్మన్ కి పలుమార్లు తెలంగాణ ప్రజా ప్రతినిధులు విన్నవించగా శుక్రవారం టిటిడి బోర్డు వారానికి రెండుసార్లు అనుమతిస్తున్నట్లు ప్రకటన విడుదల చేయడం హర్షనీయం అని అన్నారు.

# మాజీ ప్రధానికి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మెట్ పల్లి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** మండలం లోని బండలింగపూర్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ (ఘడి) దగ్గర మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించి నారు, ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిటి రాజేందర్ మాట్లాడుతు ఆర్థిక శాఖ మంత్రి, ఆర్థిక సంస్కారనాలు ప్రారంభించిన గొప్ప దూర దృష్టిగల నేత అని కొనియాడారు. మాజీ ఎంపీపీ జంగ స్వామి మాట్లాడుతు మృధుస్వభావి, ప్రధాని గా ఉంటూ ఆహార భద్రత చట్టం, ఆధార్ కార్డు, అమెరికా తో పౌర ఒప్పందం లాంటి చట్టాలు చేసి చరిత్ర లో నిలిచిన గొప్ప నేత అన్నారు. నాయకులు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ దేవాలయం చెర్మ న్ రామాంజంరెడ్డి, సీనియర్ నాయకులు చిన్న రెడ్డి, నారాయణ గౌడ్, సత్తయ్య, శేఖర్, రాజు కిరణ్, ప్రతాప్ రెడ్డి, గంగారెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్చరీ క్రీడాకారులను అభినందించిన ఆర్చరీ జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి);** కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో శనివారం రాష్ట్రస్థాయిలో సిల్వర్ మోడల్స్ సాధించిన ఇద్దరు క్రీడాకారులను జిల్లా ఆర్చరీ అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఇందు, అనుదీప్ లు సిల్వర్ మోడల్ సాధించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి, అడ్వైజర్ పున్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ స్వామి సేవలో కామారెడ్డి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్

**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోనిశ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్న మాజీ ఉమ్మడి సదాశివనగర్ ఎంపీపీ, ప్రస్తుత కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పండ్ల రాజు కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానం చేయించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






వార్షిక తనిఖీలో భాగంగా బాన్సువాడ పోలీస్ స్టేషన్లో మొక్క నాటుతున్న జిల్లా ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28 ప్రజా జ్యోతి

## సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష



**జూబ్లీహిల్స్, డిసెంబర్28(ప్రజాజ్యోతి):** సుచిరిండియా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన సర్ సివి రామన్ ఒలంపియాడ్ పేరుతో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు గల విద్యార్థులకు పరీక్ష నిర్వహించింది. భారత్ లోని దాదాపు 560 కేంద్రాల నుంచి 75వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో ముందు వరుసలో నిలిచిన విద్యార్థులకు యంగ్ జీనియస్ అవార్డులను ఫిబ్రవరి 16న నాంపల్లిలోని లలిత కళా తోరనంలో అందించనున్నట్లు సుచిరిండియా సంస్థ వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు వారిని సిద్ధం చేసే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సుచిరిండియా ఫౌండేషన్ సర్ సి.వి రామన్ ఒలింపియాడ్ పరీక్షలను గత 30 ఏళ్లుగా ప్రతి ఏటా నిర్వహిస్తోందన్నారు. శనివారం రోజున సర్ సి.వి రామన్ ఒలింపియాడ్ పరీక్షను దేశవ్యాప్తంగా 560 కేంద్రాల్లో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు 75వేలకు పైగా విద్యార్థులు హాజరై, తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి గోల్డ్ మెడల్స్, మె మెంటోలు, నగదు పురస్కారాలు, సర్టిఫికేట్లు అందిస్తామన్నారు. సుచిరిండియా ఫౌండేషన్ తరపున నిర్వహించిన సర్ సి.వి రామన్ ఒలింపియాడ్ పరీక్షకు హైజరైన విద్యార్థుల ందరికీ, పరీక్షకు విద్యార్థులను తీసుకొచ్చిన విద్యా సంస్థలకు ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ వై. కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ర్యాంకు సాధించి, గోల్డ్ మెడల్స్ పొందే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కామారెడ్డి పట్టణంలో తీరనున్న కరెంటు కష్టాలు

### మొహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణంలో తీరనున్న కరెంటు కష్టాలు తీయనున్నాయి.33/11కేవీ సబ్ స్టేషన్ ను మంజూరు చేయించిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హర్షం వ్యక్తం చేస్తున్న కామారెడ్డి ప్రజలు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,కామారెడ్డి పట్టణంలో ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ ఎక్కువ పడటం వలన, చుట్టుపక్కల గ్రామాల్లో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి కరెంటు ఇవ్వడం ద్వారా కామారెడ్డి పట్టణానికి కరెంట్ సమస్యలు ఉత్పన్నము అవుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు నాదృష్టికి తీసుకువచ్చారు.ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సి & ఎండి ఆఫ్ ఎన్ పి డి సి ఎల్ వరంగల్ కర్నాటి వరుణ్ రెడ్డి తో మాట్లాడి కామారెడ్డి పట్టణానికి నూతనంగా,33\11 కె.వి సబ్ స్టేషన్ కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో మంజూరు చేయించాను. దీనివలన కామారెడ్డి పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఇ సబ్ స్టేషన్ ఉపయోగ పడుతుంది అన్నారు.33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు.త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు.మూడు నెలల లోపు సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తుందన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జయరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్

### *కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇలియాస్..



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి);** కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సీతారాం ప్రసాద్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జయ రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇలియాస్ భాయ్, రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ ప్రసాద్ పార్టీలో క్రియాశీలకంగా పని చేశాడని గుర్తు చేశారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి దృష్టికి తీసుకెళ్లి బాధ్యత కుటుంబాన్ని ఆదుకునే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, బలియాల సుదర్శన్, దోమకొండ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, ఆశపోయిన శీను, స్వామి, శంకర్ రెడ్డి ముత్యంరెడ్డి, సిద్ధారెడ్డి, శమీ, ముదాం రవి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన ఏదీ

* ప్రభుత్వ కార్యాలయాల్లో పాటించని అధికారులు
* ఫీల్డ్ లో ఉండరూ, కార్యాలయాల్లో కనిపించారు
* స్థానికంగా ఉండని అధికారులు



**జగదేవపూర్, డిసెంబర్28(ప్రజాజ్యోతి):** ఉదయం 10 గంటల దాటిన ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు సమయపాలన పాటించడం లేదు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసిన అధికారులు లేకుండా పోతున్నారు. కొన్ని కార్యాలయాలో అధికారులు స్థానికంగా ఉండాల్సిన ఉన్న పట్టణాల నుండి రావడం జరుగుతుంది. దీంతో మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన కనుమరుగవుతుంది. శనివారం మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు సమయపాలన పాటించలేదు. ఉదయం 10:30 దాటిన తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, తప్ప మిగతా ఏ అధికారి కూడా హాజరు కాలేదు. కిందిస్థాయి రికార్డు జూనియర్ అసిస్టెంట్లు కూడా సమయపాలన పాటించడం లేదు. తహసిల్దార్, ఆర్ ఐ పని నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కు వెళ్లడం జరిగిందని తెలిపారు. మిగతా సిబ్బంది అంతా 11 గంటలైనా కార్యాలయానికి రాలేకపోయారు. దీంతో వివిధ పనులకు నిమిత్తం వచ్చిన ప్రజలు అధికారులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈజీఎస్ కార్యాలయంలో 11 గంటలైన సిబ్బంది కార్యాలయానికి రాలేదు. కంప్యూటర్ ఆపరేటర్ తప్ప మిగతా సిబ్బంది అంత కార్యాలయానికి రాలేక సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాల్లో వెళ్ళినట్టు ఎంపీడీవో యాదగిరి తెలుపగా ఏపీఎం మాత్రం సమయం పాలన పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి. మిగతా సిబ్బంది కొంతమంది సెలవులు ఉండగా ఒకరిద్దరు సమయపాలన పాటించడం లేదు. అలాగే ప్రాధమిక కేంద్రంలో డాక్టర్ 11 గంటలైన హాస్పిటల్ కు రాలేదు. జగదేవపూర్ లో ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమయపాలనకు రాకపోవడం వల్ల అటెండర్ పశు వైద్య కేంద్రానికి తీసుకొచ్చిన దూడలకు చికిత్స నిర్వహించారు. ఐకెపి కార్యాలయంలో కూడా అధికారులు సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. కొంతమంది పట్టణాల నుండి రావడం వల్ల 10:30 11:00 దాటిన తర్వాత కార్యాలయాలకు హాజరు అవుతున్నారు. స్థానికంగా ఉండాల్సిన సిబ్బంది కూడా స్థానికంగా ఉండడం లేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం ప్రజలు కార్యాలయాలకు వచ్చి అధికారుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది.ఓ వైపు జిల్లా స్థాయి ఉన్నత అధికారులు మండల అధికారులు స్థానిక నుండి ప్రజలకు అందించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఇక్కడ అధికారులు మాత్రం జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మండల అధికారులు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**గజ్వేల్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని కిరాణా అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఆర్యవైశ్య మహాసభ సమావేశం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, ఆర్యవైశ్య మహాసభ బాధ్యులకు నియామక పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, కాసం నవీన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని, ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం పోరాడాలని, నూతనంగా నియామకమైన ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య మహాసభ యూత్ విభాగం, మహిళా విభాగం, ఆర్యవైశ్య నాయకులు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, మరుమాముల ఓంకార్, అయిత సత్యనారాయణ, జగ్గయ్య గారి శేఖర్, గంగిశెట్టి నాగమణి వెంకటేశం, జిల్లా నాయకులు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**ధర్మపురి (డిసెంబర్ 28)ప్రజా జ్యోతి :** శనివారం రోజున ధర్మపురి మండలంలోని జైన, మగ్గిడి గ్రామంలో పిఎసిఎస్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది,ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. తేమ వచ్చిన సన్నం రకం ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ రఘువరన్,ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడీ మొక్కజొన్న విత్తనాలు పంపిణీ




**మర్కుక్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి )** జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక మరియు ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ మండలంలో పత్తి సాగు చేసిన రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని, అలాంటి వారికి జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో భాగంగా బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ఫర్టిలైజర్స్, గణేష్పల్లి నందు నాన్ సబ్సిడీ డబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు పొందగలరని అన్నారు. మర్కుక్ మండలానికి 200 ప్యాకెట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు విష్ణు యాదవ్, రజినికాంత్ గౌడ్, మీనాక్షి మరియు రైతులు పాల్గొన్నారు.

## నల్లవాగు గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



**సిర్గాపూర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే పరీక్షకు ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఆన్లైన్ లో రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుపతయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాంఘిక, గిరిజన గురుకులాలతో పాటు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మైనర్లకు వాహనాలిస్తే జైలుకే

:ఎస్సై వెంకట్ రెడ్డి

* మైనర్లు వాహనాలు నడిపిటి పట్టు బడితే తల్లిదండ్రులపై కేసు
* వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు
* వాహనం నడిపే ప్రతి వ్యక్తి కచ్చితంగా దృవపత్రాలు, లైసెన్స్ కల్గి ఉండాలి




**సిర్గాపూర్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మైనర్లు వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడితే తల్లిదండ్రులదే బాధ్యతన్నారు. ఒకవేల మైనర్లు వాహనాలు నడిపి పట్టు పడితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చినట్లైతే తల్లిదండ్రులపై కేసు నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనాలు నడపడంతో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, అలాగే ఇతర ప్రయాణికులకూ తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎస్సై వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చిన్నకోడూర్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** మండల పరిధి రాముని పట్ల గ్రామంలోని మల్యాల కవిత వయస్సు(26). గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కుటుంబానికి.5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం చంద్ర, ఆకుల పరుశరాములు, శివకుమార్, చెట్టుపల్లి భానుచందర్, కూరపాటి నరేష్ , రజక సంఘం ప్రధాన కార్యదర్శి మల్యాల స్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లల నిబంధన తొలగించాలి



**జగదేవపూర్:డిసెంబర్28(ప్రజాజ్యోతి)** ముగ్గురు పిల్లల నిబంధన తొలగించాలని కోరుతూ గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దాసు, నర్సింలు శనివారం మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు. అలాగే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని నిబంధన తెలంగాణలో అమలు చేయడం సరికాదని ప్రజా సేవ చేయాలనుకునే నేతలకు ముగ్గురు పిల్లల నిబంధన అడ్డుగా ఉందని వారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సీతక్క స్పందించి సీఎం దృష్టి తీసుకుపోతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే తీన్మార్ మల్లన్న కూడా సీఎం దృష్టి తీసుకుపోతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రాయితీపై మొక్కజొన్న విత్తనాలు పంపిణీ



**జగదేవపూర్, డిసెంబర్28(ప్రజాజ్యోతి)** జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ. డి ఏ అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ మండలంలో పత్తి సాగు చేసిన రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని, అలాంటి వారికి జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో భాగంగా బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ట్రేడర్స్ , జగదేవపూర్ నందు నాన్ సబ్సిడీ డబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు భాను ప్రకాష్, కిరణ్, కృష్ణమూర్తి మరియు రైతులు పాల్గొన్నారు.

## అనునిత్యం ప్రజలకు అందుబాటులో అభిమాన నేత

* అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** శనివారం ఝరాసంఘం మండలం లోని ఝరాసంఘం కుప్పా నగర్ గ్రామా లలో ఎమ్మెల్యే పర్యటించడం జరిగింది.ఈ సంధర్బంగా శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం తో కలిసి మాజి జెడ్పీటీసీ పండరినాత్, ఖలీల్, ఎస్కే సోహేల్ & నాయకుల ఆహ్వానం మేరకు ( తేనేటి విందులో ) వారి నివాసాలలో పాల్గొని బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, శంకర్, ప్రభు పటేల్, వెంకట్ రెడ్డి, జగదీశ్వర్, బషీర్ సాబ్,రాజ్ కుమార్, దశ్రత్, రవికుమార్, డా. నాగన్న, కప్పానగర్ లక్ష్మణ్, ఖలీల్, రాజు సతీష్, శ్రీధర్, శిరోమణి, నర్సింలు, సంగమేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పిఆర్టియు పాపన్నపేట మండల శాఖ ఆర్థిక చేయూత



**మెదక్( ప్రజాజ్యోతి )** గత 19 రోజులుగా న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పి ఆర్ టి యు పాపన్నపేట మండల శాఖ సంఘీభావం తెలుపి వారికి మౌలిక అవసరాల నిమిత్తం 18వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించింది .ఈ సందర్భంగా మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ మాట్లాడుతూ న్యాయమైన వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా విద్యా శాఖలో భాగమై చాలీ చాలని వేతనంతో ఇన్నాళ్లు పని చేశారని పెరిగిన నిత్యావసర ధరలు దృష్టిలో ఉంచుకొని వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,ఉన్నత పాఠశాల్లో నుండి మహిళా ఉపాధ్యాయినిలకు KGBV లో SO లుగా నియామక ఉత్తర్వులు వెంటనే నిలిపివేయాలని మరియు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు వారిని రెగ్యులరైజ్ చేస్తూ సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పత్రికా సంపాదకులు వెంకటరామిరెడ్డి, కృష్ణమూర్తి , అంజనా చారి, భవాని ప్రసాద్, నర్సింలు,మహేష్ కుమార్ , సతీష్ గౌడ్, నింగప్ప, వెంకటరమణ, జనార్ధన్ ,విక్రాంత్, తాళ్ల శ్రీనివాస్, దేవయ్య, రాఘవేందర్ ,సిద్దేశ్వర్, పవన్ కుమార్, సిద్దిరాములు, స్వామి, ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు ,సంతోష్ కుమార్ ,అన పోతారెడ్డి ,సంపత్ కుమారి ,శ్యామల, సుబ్బమ్మ ,మధుసూదన్ ,మరియు పిఆర్టియు పాపన్నపేట మండల బాధ్యులు పాల్గొన్నారు.

## భూమిలేని,ఎకరం లోపు భూమున్న కుటుంబాలకు 12 వేల ఆర్థిక పథకాన్ని వర్తింప చేయాలి

* గజ్వేల్ఆర్ డి ఓ కి వినతి పత్రం అందజేసిన
* దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు




**రాయపోల్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి** ఏడాదికి 12 వేల ఆర్థిక సహాయం అందించే పథకాన్ని భూమిలేని,ఎకరంలోపు భూమున్న కుటుంబాలకు వర్తింపచేసే విధంగా మార్గదర్శకాలు రూపొందించాలని శనివారం నాడు గజ్వేల్ ఆర్ డి ఓ చంద్రకళ గారికి వినతి పత్రం ద్వారా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి వేణులు ప్రభుత్వాన్ని కొరారు.ఈ సందర్బంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ ఈ పథకాన్ని ఉపాధి హామీలో 100 రొజులు పూర్తిచేసిన వారికె పరిమితం చేయకుండా భూమిలేని కుటుంబాలకు,అసంఘటిత కార్మకులకు,పట్టణ,గృహ కార్మికులకు వర్థింపచేసే విధంగా విదివిధానాలు ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తిసుకొవాలన్నారు.ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టుగా 100 రొజులు పూర్తిచేసిన వారికే ఇస్తే ఒక కొటి పది లక్షల ఉపాధి కూలీలకుగాను ఈ సంవత్సరం 100 పూర్తిచేసిన కుటుంబాలు కేవలం 34, 380 కుటుంబాలు మాత్రమే గనుక మిగిత కూలీలందరు నష్ట పొయె ప్రమాదమున్నదన్నారు.పట్టణ ప్రాంతాలలో, మున్సిపాలిటి పరిధి గ్రామాలలో ఉపాధి పనులులేవు,మల్లన్న సాగర్, కొండపొశమ్మ సాగర్ ముంపు గ్రామాలలో ఉపాధి పనుల ఊసే లేదు గనుక 100 రొజుల పనులు ప్రామాణికంగా కాకుండా ఇళ్ళులేని పెదలు,భూమిలేని పెదలు,రెక్కల కష్టం మిద పనిచేసే అసంఘటిత కార్మికులకు వర్థించే విధంగా ప్రభుత్వం విదివిధానాలు రూపొందించి పెదల కుటుంబాలలో మార్పు తిసుకరావాలని కొరారు.

## శనగ పంటల్ తెగుళ్లు - సస్యరక్షణ



**జహీరాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ బర్డిపుర్ గ్రామంలో ఝరాసంగం మండల వ్యవసాయ అధికారి వెంకటేశం పలు పంటలను పరిశీలించడం జరిగింది ప్రస్తుతం శెనెగ పంట సుమారు 20 నుండి 30 రోజుల ఉంది బెట్ట వాతావరణ పరిస్థితల్లో మరియు అధిక వర్షపాతం, మబ్బులు కూడిన వాతావరణం రబ్బరు పురుగు, ఉధృతి ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు క్వినాల్ పోస్ 400 ml ఎకరానికి లేదా క్లోరిపైరిపోస్ 400 ml వారం రోజుల వ్యవధిలో 2 - 3 సార్లు పిచికారీ చేయాలి శెనగ పచ్చ పురుగు పూత, పిందె దశలో రాత్రి పూట ఉష్ణో గ్రతలు ఎక్కువ పెరిగితే వస్తుంది. ఎండు తెగులు దీని నివారణ కాపర్ ఆక్సి క్లోరైడ్ పిచికరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి వినోద్, రైతులు కాశినత్ పటేల్, దిగెంబర్, సృజన్, పండరి, వీరయ్య స్వామి, మాణిక్ పాల్గోన్నారు.

## యూనియన్ విభాగం ఎలక్షన్ లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఐ ఎన్ టి యు సి డాక్టర్ సంజీవరెడ్డి

**మనోహరాబాద్, డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి వి ఎస్ టి కంపెనీలో కార్మికుల యూనియన్ విభాగం ఎలక్షన్లలో భారీ మెజారిటీతో గెలుపొందిన సంజీవరెడ్డిఈరోజు వి ఎస్ టి కంపెనీలో జరిగిన కార్మికుల యూనియన్ ఎలక్షన్లో భారీ మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి రెడ్డి తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు యూనియన్ల ఆధ్వర్యంలో జరిగినటువంటి యూనియన్ ఎలక్షన్ లో నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన కార్మిక సోదరుల అందరికీ నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలులో 12 కేజీల గంజాయి లభ్యం -స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీస్ లు

-ఎక్సైజ్ పోలీసుల తనిఖీలతో జారుకున్న నిందితులు
-వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి

తాండూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి :- భువనేశ్వర్ నుండి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్స్ప్రెస్ రైల్లో గుర్తుతెలియని వ్యక్తులు తరలిస్తుండగా రైల్లో నిల్వ ఉంచిన 12 కేజీల గంజాయిని తాండూర్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపిన



వివరాల ప్రకారం కోణార్క్ ఎక్స్ప్రెస్ రైల్లో గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి విజయభాస్కర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలతో తనిఖీ చేయగా అందులో ఆరు ప్యాకెట్ల గంజాయి ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఆరు ప్యాకెట్లలో ఒక్కో ప్యాకెట్ కు రెండు కిలోల చొప్పున 12 కేజీల గంజాయి ఉన్నట్లు చెప్పారు. తాండూర్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుల కోసం చుట్టుపక్కల పరిశీలించిన ఎవరు కనిపించకపోవడంతో 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని తాండూరు ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి తరలించామని చెప్పారు. ఈ సమయంలో డిటిఎఫ్ సీఐ శ్రీనివాస్, వీరంజనేయులు తాండూర్ సీఐ బాలగంగాధర్, పలువురు ఎక్సైజ్ శాఖ పోలీసులు ఉన్నారు.

## జిన్గుర్తి తపాల శాఖ బిపిఎం మృతిపై పలు అనుమానాలు

రైలు పట్టాలపై పడిఉన్న మృతదేహం
కేసు నమోదు చేసిన రైల్వే శాఖ పోలీసులు



**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి : -** తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామంలోని తపాలా శాఖలో విధులు నిర్వహిస్తున్న బీపీఎం అంజలీయ అనుమాస్పద స్థితిలో రైలు పట్టాలపై మృతి చెందాడని తాండూర్ రైల్వే పోలీస్ లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన శనివారం తాండూరు రైల్వే స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం జిన్గుర్తి గ్రామానికి చెందిన అంజిలయ్య(52) స్థానిక తపాలా శాఖలో పోస్టుమ్యాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజు గ్రామానికి చెందిన వృద్ధులు, వికలాంగులకు వితంతువు మహిళలకు ఫించన్ల పంపిణీకి సంబంధించిన డబ్బులను డ్రా చేసి, సెల్ ఫోన్ కూడా ఇంట్లో పెట్టి బయటకు వెళ్లాడని కుటుంబీకులు స్థానికులు చెప్పారు.
బయటకు వెళ్లిన వ్యక్తి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదని చెప్పారు . ఇదిలా ఉండగా తాండూర్ మండలంలోని నారాయణపూర్ రైల్వే గేటు వద్ద మృతదేహాన్ని గమనించిన స్థానికులు తాండూరు రైల్వే పోలీసులకు సమాచారం అందించారని చెప్పారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా జిన్గుర్తికి చెందిన తపాలా శాఖ ఉద్యోగి అంజిలయ్యగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అంజిలయ్య మృతిపై కుటుంభీకులు అనుమానాలను వ్యక్తం చేశారు. అంజిలయ్యపై ఎవరో బెదిరింపులకు పాల్పడినట్లు కుటుంభీకులు ఆరోపించారు. మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మృతుడు అంజిలయ్య భార్య సుశీలమ్మ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

## ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**పరిగి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిగి నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగుతుంది. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రామకృష్ణారెడ్డి పరిగి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు టీచర్స్ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అందించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన సర్వేను ప్రతి వార్డులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిశ్చందర్, బాల్ రాజు, రజిత రెడ్డి, పావని, మున్సిపల్ 4వ వార్డ్ ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం హెూప్ ఫౌండేషన్ చేయూత

కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** హెూప్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేయాలని భారతీయ స్టేట్ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భాస్కర్, రీజియన్ మేనేజర్ వెంకట్ నారాయణ లు తెలిపారు. చందానగర్ హెూప్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సేవా కార్యక్రమం లో పాల్గొన్న బ్యాంకు అధికారులకు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న లక్ష్మి అనే మహిళకు హెూప్ ఫౌండేషన్ ద్వారా రూ 20 వేల రూపాయల చెక్కును బ్యాంకు అధికారుల చేతుల మీదుగా



బాధితురాలకు అందచేసారు. ఈ సందర్భంగా హెూప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... తమ హెూప్ ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కుటుంబ సభ్యులు హెూప్ ఫౌండేషన్ సభ్యులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికెన్, మటన్ వ్యర్థాల సేకరణ వేలం పాటకు మంచి స్పందన

రూ 12 లక్షల 55 వేలకు దక్కించుకున్న అఫ్జల్

రికార్డు స్థాయిలో ఆధాయం సమకూరిందని హర్షం వ్యక్తం చేసిన చైర్ పర్సన్,కమిషనర్

వేలం పాటలో దక్కించుకున్న వ్యక్తి వారం రోజుల్లో డబ్బులు చెల్లించాలని షరతులు

**తాండూర్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చికెన్, మటన్, మాంసాల వ్యర్థాల సేకరణ కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాటకు మంచి స్పందన వచ్చిందని మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, కమిషనర్ విక్రమ్ సింహరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం రోజు తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ స్వప్న, కమీషనర్ విక్రమ్ సింహ్ రెడ్డిల సమక్షంలో నిర్వహించిన చికెన్, మటన్ వ్యర్థాల సేకరణ వేలం పాటలో రూ 12 లక్షల 55 వేలకు అఫ్జల్ అనే వ్యాపరి తగ్గించుకున్నట్లు చెప్పారు. నిర్వహించారు. ఈ వేలం పాటలో తాండూరు ప్రాంతానికి చెందిన బిడ్కర్ రఘు, ఎజాజ్, హైమద్, అఫ్జల్ అనే వ్యక్తులు పాల్గొనగా ఇందులో అఫ్జల్ అనే వ్యక్తి రూ.12లక్షల 55వేలు అధికంగా వేలం పాడి దక్కించుకున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న , కమీషనర్ విక్రమ్ సింహారెడ్డిలు మాట్లాడుతూ వ్యర్థాల సేకరణకు నిర్వహించిన వేలం పాటలో రూ. 12లక్షల 55 వేలు ఆదాయం మున్సిపల్ కి రావడం కూడా రికార్డు అని హర్షం వ్యక్తం చేశారు. వేలం పాటలో మాంసపు వ్యర్థాల సేకరణ టెండర్ ను దక్కించుకున్న వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏఆర్ ఫిష్ ప్రోడక్ట్ ద్వారా ఏజెన్సీని అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా వేలం పాటలో అత్యధికంగా 12 లక్షల 55 వేలతో దక్కించుకున్న వ్యక్తి మొత్తం నగదును మున్సిపల్ శాఖ కు చెల్లించేందుకు వారం రోజుల గడువు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒకవేళ డబ్బులు సకాలంలో చెల్లించకపోతే వేలం పాట డబ్బులకు సమానంగా తగిన స్థిరాస్తిని జప్తు చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సకాలంలో డబ్బులు చెల్లించకుంటే రెండో స్థానంలో అత్యధికంగ వేలం పాడిన వ్యక్తికి షరతులతో ఏజెన్సీని అప్పగించడం జరుగుతుందని వివరించారు. గతంలో కూడా నిర్వహించిన వేలం



పాటలో రాష్ట్ర స్థాయిలోనే చారిత్రాత్మకంగా రూ. 30లక్షల వరకు వేలం దక్కించున్న వ్యక్తి మోసం చేశాడని హెచ్చరించారు. అప్పట్లో వేలం పాడిన మొదటి, రెండో స్థానం వ్యక్తులు కూడ డబ్బులు చెల్లించకపోవడంతో మళ్లీ వేలం పాట నిర్వహించడం జరిగిందని చెప్పారు. తాజాగా తాండూరు మున్సిపాలిటీకి రూ.12 లక్షల 55వేల ఆధాయం రావడం కూడా మున్సిపల్లో శాఖ చరిత్రలోనే రికార్డు నమోదయ్యిందని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, సంగీత ఠాకూర్, వెంకన్న గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులతో నిజాంపేట్ ను అన్ని రకాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) డిసెంబర్ 28** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో ఎమ్మెల్యే



కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గాజుల సుజాత పత్తి కుంట చెరువు వద్ద దోబీ ఘాట్ నిర్మాణము, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ లో ప్రహరీ గోడ, బోర్ వెల్ వసతి, ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ నుంచి సాయిబాబా దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణము, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు వంటి వసతులను కల్పించాలని ఎమ్మెల్యే ను కోరారు. ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాము. క్రిస్టియన్ గారు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులను



చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ షాప్ ఇవ్వాలి, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూకృతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు , పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, స్థానిక బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు చేరేందుకు కృషి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేందుకు తమ వంతు కృషి చేస్తామని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరా బోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. హయత్ నగర్ లోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సెక్రటరీ జనరల్ విశ్రాంత ఐఏఎస్ అధికారి పి ధర్మరాజు తో కలిసి పూర్తి వివరాలను వెల్లడించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ నూతన సంవత్సరంలో రాష్ట్రంలో దేశంలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మరో రెండు రోజుల్లో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మీడియాతో అయినా కొన్ని విషయాలు పంచుకున్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ స్థాయిలో 2023 సంవత్సరంలో తన కార్యకలాపాలను విస్తరించిన సందర్భంగా సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా జాతీయ ఉత్తమ సమాచార కార్యకర్త అవార్డు వరించడం గర్వంగా ఉందన్నారు. ఎన్నికలలో అక్రమాలను నిరోధించడానికి సి విజిల్ యాప్ వినియోగం పెంచడం పెద్ద ఎత్తున అవగాహన కలిగించడం, రాష్ట్ర దేశ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచేందుకు చేసిన కృషికి గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అభినందించడం జరిగిందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా జాతీయ ఉత్తమ సమాచార కార్యకర్త అవార్డు రావడం జరిగిందన్నారు. గురుకుల పాఠశాలలో ఇటీవల చోటు చేసుకున్న ఆహార కల్తీ సంఘటనలో తనలో తీవ్ర




ఆందోళన కలిగించాయని, నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని ఆ దిశగా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ గా కల్వల హరికృష్ణ ముదిరాజును నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎం పి ఓ మధుసూదనా చారి, హయత్ నగర్ ఎస్సై సైదులు గౌడ్,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మధు, పల్లె శివాజీ గౌడ్, నాగార్జున, యాదగిరి, యాకపాష, పండు రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ బుక్ ఫెయిర్ సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)** హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని గ్రంథాలయ శాస్త్ర విభాగం,తెలుగు విభాగం,అర్థశాస్త్రం,హిందీ విభాగం,అన్ని శాఖల ఆధ్వర్యంలో శనివారం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎన్టీఆర్ స్టేడియం లో నిర్వహిస్తున్న పుస్తక మహోత్సవం హైదరాబాద్ బుక్ ఫెయిర్-2024 సందర్శించటం,తద్వారా జాతీయ అంతర్జాతీయ పుస్తకం ప్రచురణలు, అకాడమిక్ పరిశోధన పుస్తకాలు జీవిత చరిత్రలు నిఘంటువులు వివిధ రకాల పుస్తకాలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా విద్యార్థులకు పుస్తకాలపై అవగాహన పెరుగుతుందని ముఖ్యంగా పౌర గ్రంథాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న స్టాల్ లో రిప్లిక ఆఫ్ఇండియన్ కాన్స్టిట్యూషన్ దాదాపుగా 100 సంవత్సరాల పైగా పబ్లిష్ అయినటువంటి పుస్తకాలను ఈ జాతీయ బుక్ ఫెయిర్ లో విద్యార్థులు చూశారని ప్రత్యక్షంగా రచయితలతో పబ్లిషర్లతో ఇంటరాక్షన్ అయ్యారని విద్యార్థులు వ్యక్తిత్వ వికాసము కమ్యూనికేషన్స్ స్కిల్స్ పోటీ పరీక్షలకు ఉపయోగపడేటువంటి పుస్తకాలను కూడా సందర్శించారని పుస్తకాలపై అవగాహన కల్పించామని కళాశాల గ్రంథపాలకులు డా:దుర్గ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధిపతి డాక్టర్. నరసింహ మాట్లాడుతూ బుక్ ఎగ్జిబిషన్లో అన్ని భాషలకు సంబంధించిన పుస్తకాలు ప్రభుత్వ ప్రచురణలు తెలుగు అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ చిల్డ్రన్ బుక్ ట్రస్ట్ అన్ని కరకాల పబ్లిషర్లు ఇక్కడ పుస్తకాలు ఎగ్జిబిషన్లో




ఉంచారని విద్యార్థులు వాటిని ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరికిందని తద్వారా పుస్తక సంపదపై జీవిత చరిత్రలపై అవగాహన పెంచుకున్నారని తెలిపారు,ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా,అపర్ణ చతుర్వేది, మల్లేశం, వెంకటలక్ష్మి,సుబ్రమణ్యం, యాదయ్య, ప్రవీణ్,అవేస్, శేఖర్,బాల నరసింహ, యాదగిరి,మక్ల, నరసింహ, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

**కేశంపేట డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేశంపేట మండల కేంద్రంలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభి సుందరయ్య (మాజీ డిప్యూటీ సర్పంచ్) సీనియర్ నాయకులు చేవెళ్ల నర్సింలు తాంద్ర కృష్ణారెడ్డి ఇంటింటి సర్వేలో పాల్గొని ఇంద్రమ్మ ఇండ్లకు అర్హులైన వారి ఇంటి దగ్గరకు వెళ్లి సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ ఆమంచ బాలరాజు ఉత్తరాశి పల్లి యాదయ్య తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు



## శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో నూతన గదుల భూమి పూజ

**పరిగి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్లో శనివారం నూతన గదుల భూమి పూజాను ఉపాధ్యాక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి





నిర్వహించారు. పాఠశాల అవసరాల దృష్టా 2025-26 నూతన ఆరు గదుల నిర్మాణం జరుగుతుందని కే. మల్లేష్ ప్రధానాచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణి సభ్యులు ఆలూరి వెంకటేశం, ఆర్. వెంకట్రాములు, గిరిమోని గోపాల్, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు ముకుంద నాగేష్, పరిగి ఖండ సంఘచాలక్ బ్రహ్మయ్య, శ్రీ పి. బాస్కర యోగి, పూర్వ విద్యార్థులు ఆచార్య - మాతాజీలు, విద్యార్థిని విద్యార్థులు, పోషకులు, హితైషులు పాల్గొన్నారు.

## అర్యభట గణిత ఛాలెంజ్ లో మెరిసిన ఆరవ్

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** తెల్లాపూర్లోని మంథన్ స్కూల్కు చెందిన ఆరవ్ పదో తరగతి విద్యార్థి అర్యభట గణిత ఛాలెంజ్ 2024 లో సత్తా చాటారు.జాతీయ స్థాయి పోటీలో మొదటి,రెండువ దశలను విజయవంతంగా పూర్తి చేశారు.ప్రతిష్టాత్మక మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు.విజయవాడ ప్రాంతం (సీబీఎస్ఈ) నుంచి టాప్ 100 మంది విద్యార్థులలో స్థానం సంపాదించారు.ఈ ఛాలెంజ్ దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో గణిత ప్రతిభను, విమర్శనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించినది.గత ఏడాది దేశంలోని 5,050 పాఠశాలల నుంచి 5,50,000 పైగా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.వీరిలో 8,590 మంది రెండో దశకు అర్హత సాధించారు. సీబీఎస్ఈ 18 రీజియన్స్ నుంచి 100 మంది విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ 2024లో ప్రతిష్టాత్మక మెరిట్ సర్టిఫికెట్ పొందడం ద్వారా హైదరాబాద్లోని మంథన్ స్కూల్కు చెందిన ఆరవ్ అద్భుతమైన మైలురాయిని సాధించారు. ఆరవ్ జాతీయ స్థాయిలో రెండు దశలను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆరవ్ మాట్లాడుతూ నా విజయంలో ప్రధాన పాత్ర పోషించిన పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. మా టీచర్లు,ప్రిన్సిపాల్, స్నేహితుల సపోర్ట్, గైడెన్స్ లేకుండా ఈ విజయం సాధ్యమయ్యేది కాదన్నారు.ఈ విజయం సాధించడంలో వెన్నుదన్నుగా నిలిచి,నాలో నమ్మకాన్ని కలిగించిన కపిల్ సార్కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.ఈ సందర్భంగా మంథన్ పాఠశాల ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ...ఈ విజయం మంథన్ పాఠశాల సిద్ధాంతాలను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ విజయం విద్యార్థులకు మాత్రమే కాకుండా అధ్యాపకులకు కూడా ప్రేరణ ఇస్తుందన్నారు.మా విద్యార్థులు తాము ఎంపిక చేసిన మార్గాల్లో విజయం సాధించేందుకు ఉన్న అవకాశాలు, మార్గదర్శకత్వాన్ని అందించడంలో నిబద్ధతతో ఉన్నామన్నారు.



Arav
Grade 10, Manthan School, Hyderabad

## చెత్త దుర్గంధంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టండి : అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**(ప్రజాజ్యోతి )మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28** ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద రాత్రి వేళల్లో చెత్తను అక్రమంగా డంపింగ్ చేయడం వల్ల దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని



తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి అక్రమ డంపింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హిల్ కౌంటింగ్ వాసులు రాత్రి వేళల్లో అక్రమ చెత్త డంపింగ్ తో దుర్గంధం వస్తుందని ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే



కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో అక్రమంగా చెత్త డంపింగ్ చేస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూకృతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు , పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, హిల్ కౌంటీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

**చొప్పదండి డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**
శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించామని ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్



తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి ఎలక్ట్రిక్ బైక్ బొమ్మ శ్రీనివాస్ అందుకోగా, రెండవ బహుమతి టీవీ కట్టెకొల పద్మ, 3వ బహుమతి హోమ్ థియేటర్ గడ్డం మహేశ్వర్ , 15 కన్సోలేషన్ బహుమతులను గెలుపొందిన వారికి అందించామని తెలిపారు. లక్కీడ్రాలో పాల్గొన్న , ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన అయ్యప్ప భక్తులు, స్వాములకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మామిడాల నిరంజన్, చల్ల శివారెడ్డి, భైరగోని కిట్టుగౌడ్, స్వాములు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వింతరణ

**సుల్తానాబాద్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని శాస్త్రినగర్ లో అయ్యప్ప స్వామి మండపం వద్ద అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి అయ్యప్ప స్వామి మాలధారులకు,



భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, అయ్యప్ప గురు స్వాములు, మండప నిర్వాహకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు చిలుక సతీష్, నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుస్వాములు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన అధికారులు

**సుల్తానాబాద్,డిసెంబర్28( ప్రజా జ్యోతి):**
ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి కె నరేందర్ పరిశీలించారు. శుక్రవారం మండలంలోని నీరుకుల్ల గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, సుల్తానాబాద్



గ్రామీణ మండల పరిధిలో మొత్తం 11268 ఇండ్లకు గాను 5400 ఇండ్ల సర్వే పూర్తి చేపట్టడం జరిగిందని. దాదాపు 95 శాతం సర్వే పూర్తి చేపట్టామని. కొన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అందుబాటులో లేనందున సర్వే పూర్తి కావడము లేదని. అందుబాటులో లేని దరఖాస్తు దారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి 31వ తేదీ లోపల సర్వే పూర్తి చేయాలని సీఈఓ ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో 17 లక్షల జిల్లా పరిషత్ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పాఠశాల మరమ్మత్తు పనులను సీ ఈ వో జిల్లా పరిషత్ కె నరేందర్ పరిశీలించారు. పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జనవరి 10 లోపు ఎంపిడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)**
జనవరి 10 లోపు పెద్దపల్లి ఎంపిడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, అబ్కారీ శాఖ కార్యాలయం తరలింపుకు ప్రభుత్వ భవనాలలో అనువైన చోటున ఎంపిక చేసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 10 లోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ.ఈ. పి. ఆర్ .గిరీష్ బాబు, డిఇఓ మాధవి సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నేతలు ఘన నివాళి

### మన్మోహన్ సింగ్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం

### కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా

**కోనరావుపేట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు అని అన్నారు. మన్మోహన్ సింగ్ తన జీవన గమనంలో చరిత్రలో నిలిచిపోయే ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా భారత దేశ ప్రధానిగా వివిధ హోదాలలో పనిచేస్తూ ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి ఎంతోగానో కృషి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆయన హయంలోనే గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు చట్టం,ఆధార్ కార్డు వంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టిన మహా యోధుడు అని తెలిపారు.ఈకార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, డైరెక్టర్లు అజీమ్ పాషా, బాశెట్టి నాగరాజు, మాంధాల లింబయ్య,మ్యాకల ప్రభాకర్, వాల్య నాయక్, నాయకులు కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, బోర్రా రవీందర్, గొట్టె రుక్మిణి, బోయిని



దేవరాజు,కారెడ్ల రమేష్ రెడ్డి,పల్లె రవీందర్, మల్యాల మనోజ్,, రవీందర్ రెడ్డి అవధూత శ్రీధర్, మంగిలిపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఏబివిపి నగర కార్యదర్శి వరుణ్

**చొప్పదండి,డిసెంబర్28(ప్రజాజ్యోతి):**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్యవ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని అలాగే కొనసాగించి విద్యార్థుల కు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. అలాగే ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.అలాగే సిద్దిపేట పట్టణంలో ఈనెల 23, 24, 25వ తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో విద్యా రంగ సమస్యల పై ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.ఇతర రాష్ట్రాల్లో విద్య కు 14 శాతం నిధులు కేటాయిస్తే,తెలంగాణలో విద్యకు 7 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రయివేటు యూనివర్సిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు.ఈ సమావేశంలో టౌన్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి వెంకటేష్ , హాస్టల్ కన్వీనర్ అభినయ్ , రాహుల్, ఆదర్శ్ , సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం.. లంచం..

- **ఏసీబీ వలకు మరో అవినీతి అనకొండ**
- **శంకరపట్నం డిప్యూటీ తహసీల్దార్ పట్టివేత**
- **వరుస దాడులతో ఏసీబీ అధికారుల సంచనాలు**
- **40 రోజుల్లో ముగ్గురు అధికారుల పట్టివేత**
- **కీలక శాఖల్లో పెరుగుతున్న దందా**
- **ఏసీబీకి పట్టుబడుతున్న మారని వైనం**

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 28,ప్రజాజ్యోతి,**
ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంటే ప్రభుత్వ శాఖల్లో మాత్రం



అవినీతి,లంచగొండి తనం పేట్రేగిపోతోంది.ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని కీలక శాఖల్లో రోజు రోజుకి లంచాల దందా పెరుగుతూనే ఉంది,శనివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు,మండలంలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు తన రెండున్నర గుంటల వ్యవసాయ భూమికి నాలా కన్వర్షన్ చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు.లంచాలకు మరిగిన అధికారి డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే లంచం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు.దీంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.శనివారం రూ.6 వేలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.జిల్లాలో వరుసగా జరుగుతున్న ఏసీబీ అధికారుల దాడులు సంచనాలు సృష్టిస్తున్నాయి.40 రోజుల్లో ముగ్గురు అవినీతి అధికారులను పట్టుకున్నారు,

### నవంబర్ 19న అంతర్గాం ఆర్ఐ శ్రీధర్

నవంబర్ 19న పెద్దపల్లి జిల్లా అంతర్గాం తాసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు దాడి చేసి అంతర్గాం ఆర్ఐ శ్రీధర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు,అక్టోబర్ 27వ తేదీన లింగాపూర్ నుండి అంతర్గంకు ఆలకుంట మహేష్ అనే వ్యక్తి ఇసుక తరలిస్తుండగా అంతర్గాం ఎస్ఐ పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి





తరలించారు.దీనికి రూ.25 వేల జరిమానా విధించడంతో నవంబర్ 14వ తేదీన మహేష్ జరిమానా కట్టారు.అయితే పట్టుకున్న ట్రాక్టర్ ను రిలీజ్ చేయడానికి ఆర్.ఐ శ్రీధర్ రూ.12 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు.దీంతో ఆర్.ఐ వేధింపులు భరించలేక మహేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.నవంబర్ 19న రూ.12 వేలు లంచం అందిస్తుండగా ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు,

### నవంబర్ 25న ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు

నవంబర్ 25న రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు పట్టుబడ్డారు.ఓ కాంట్రాక్టర్ కు బిల్లు విషయంలో ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు లంచం డిమాండ్ చేశారు.దీంతో ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.నవంబర్ 25న కలెక్టరేట్ ఆఫీస్ ముందు రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ రూ.20వేలు అందజేస్తుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు.ఇలా రెవెన్యూ,ఇరిగేషన్,రిజిస్ట్రేషన్,వాణిజ్య పన్నుల,పంచాయతీరాజ్,పురపాలక,వైద్యారోగ్యశాఖ, పోలీస్,రవాణా,విద్యుత్ ఇలా ప్రతి శాఖలో అవినీతి సర్వసాధారణంగా మారింది,ప్రతి ఫైలుకు ఓ రేటు నిర్ణయించి ముక్కు పిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి,అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారులు,ఉద్యోగుల పై అవినీతి నిరోధక శాఖ అధికారులు నిరంతరం దాడులు నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖలో అవినీతి సర్వసాధారణంగా మారిందని చెప్పుకోవచ్చు, మొత్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం ఇస్తేనే గాని పనులు జరగని పరిస్థితులు నెలకొన్నాయి,

**అధికారులు వేదిస్తే సమాచారం ఇవ్వండి**
**రమణమూర్తి,ఏసీబీ డీఎస్పీ,కరీంనగర్**

ప్రభుత్వ అధికారులు,సిబ్బందిచే ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా ఏసీబీ అధికారులను సంప్రదిస్తే వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోని కేసులు నమోదు చేస్తాము,అలాగే బాధితుడి సమస్యలను పరిష్కరించే దిశగా సహకరిస్తాం.జిల్లాలో అవినీతిపరులు,ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన అధికారులు,సిబ్బందిపై తమకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అవినీతిపరులపై తగిన చర్యలు తీసుకుంటాం,

## కరీంనగర్ లో ఐఐఐటి ఏర్పాటు ఇంకెప్పుడు?

### తెలంగాణ విభజన హామీల అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ విభజన హామీలు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రులు,బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. విభజన హామీ ప్రకారం పదేళ్లు దాటినా కరీంనగర్ లో ఐఐఐటి ఏర్పాటుకాలేదని, కరీంనగర్ జిల్లాకు రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక, రాయచూరుకు మంజూరు చేశారన్నారు. ఇప్పటికీ ఐఐఐటి మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్ జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరైనా నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. శాతవాహనయూనివర్సిటీకిన్యాక్ గుర్తింపురాలేదన్నారు. శాతవాహన యూని వర్సిటీకి రూ.200 కోట్ల నిధులు తీసుకురావాలని, కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా



కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐఐటి, ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పినప్పటికీ అమలు కాలేదన్నారు. విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్

**సుల్తానాబాద్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)**
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ ఐ రవికాంత్ అన్నారు, శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు... ఈ సందర్భంగా పలు వాహనాలను



ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు, రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు.. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారినపడి కుటుంబ పరంగా , ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు , వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదవిద్యార్థుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటా

### గ్రంధాలయం లో స్టడీ మెటీరియల్ పంపిణి

### కామారెడ్డి లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి)**
పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉంటానని ఆల్ఫోర్స్





విద్యాసంస్థల అధినేత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.అనంతరం జిల్లా గ్రంథాలయంలో నిరుద్యోగ యువతకు (విఎన్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని స్పష్టం చేశారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని. విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని,రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకిలైబ్రరీ లకు వచ్చి చదువుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.పోటీ పరీక్షల ఆశావాహులకు విఎన్ఆర్ ఫౌండేషన్ చేయూతను ఇస్తుందని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో నెల రోజుల పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనికోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చారని,వారి అభ్యర్థన మేరకు ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు.

## అధైర్య పడొద్దు,త్వరలో ప్రభుత్వం శుభవార్త చెబుతుంది

**మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మీకు రక్షణ కవచంగా ఉంటా**

**సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి):**



సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్-ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ ,అదిలాబాద్, నిజామాబాద్ ,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు గత కొన్ని రోజులు గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎవరు ఆందోళన పడొద్దని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. మీ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని ఏ ఒక్కరు అధైర్య పడద్దని త్వరలోనే ప్రభుత్వ మీకు శుభవార్త చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పారదర్శకంగా మోడల్ మార్కెట్ గదులు కేటాయింపు

**ఇల్లందు/ డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి) :**
మోడల్ మార్కెట్ గదులను పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూరగాయల వ్యాపారస్తులందరికి కింద ఫ్లోర్ గదులు కేటాయించనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు ఎలాంటి నష్టం కలుగకుండా



అతి తక్కువ కిరాయి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా కూరగాయల వ్యాపారాలు జరగద్దని ఒక్క మోడల్ మార్కెట్ నుండి జరిగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కింద ఫ్లోర్ రూ. 2000, పైన ఫ్లోర్ రూ. 1500 కిరాయి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రెండు రోజులలో షాపులకు లాటరీ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం ఇటీవల జాతీయస్థాయిలో ఢిల్లీలో అవార్డు అందుకున్న ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, ఇల్లందు మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, ఆర్ఐ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్, సయ్యద్ ఆజామ్, వ్యాపారి ఎస్. కె. జానీ, నాయకులు ఎర్ర ఈశ్వర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కేక్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కూనంనేని

**పాల్వంచ/డిసెంబర్28 (ప్రజా జ్యోతి) :**
పాల్వంచలో అంబేద్కర్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కేక్ ఫ్యాక్టరీ



ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తోపాటు కొత్వాల ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేక్ ఫ్యాక్టరీ లో వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన పదార్థాలను అందించేలా చూడాలన్నారు. సామాన్యులకు సైతం ధరలు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వాంకుడోత్ నర్సింహారావు, వాంకుడోత్ గోపి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సిపిఐ నాయకులు భాగం హేమవంతరావు, సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, బానోత్ బాలూ నాయక్, బాదావత్ సామా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఆర్థిక సంస్కరణలు చేసిన మన్మోహన్ సింగ్

**ఇల్లందు/ డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి) :**
దేశంలో ఆర్థిక సంస్కరణలు చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. శనివారం మున్సిపల్ పరిధిలోని కొత్త బస్టాండ్ వద్ద 1, 2, 3 వార్డు కమిటీల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ




అభ్యున్నతి, అభివృద్ధికి దేశా నిర్దేశం చేసిన దర్శనికుడు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్డ డానియల్, యండి. జాఫర్, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదలపల్లి అనసూయ, 3వ వార్డు కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరావు, వార రవి, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, నాయకులు పింగళి నరేష్, నీలం రమేష్, గుండంపల్లి సతీష్, వచ్చా వెంకన్న, జెట్టి కిషోర్, సూర్య ప్రకాష్, ఎస్.కె. సలీమ్, రాజేందర్, ఎస్.కె. పాషా దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, గాలిపల్లి స్వరూప, చిల్లా భారతి, వరలక్ష్మి, నిర్మల, అనిత తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో ముందుకెళ్లాలి : ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ ఎస్పీ వీరభద్రస్వామి

**కొత్తగూడెం కలెక్టరేట్/ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
స్థానిక పాల్వంచ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో శనివారం జరిగిన పోస్టల్ సిబ్బంది సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ ఎస్పీ వి. వీరభద్రస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా పోస్టల్ శాఖ తీసుకొస్తున్న మార్పులను గ్రామీణ స్థాయిలో ప్రజలకు వివరించి పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను వారికి చేరువ చేయాలని కోరారు. ప్రతీ ఉద్యోగి సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే మనము అనుకున్న లక్ష్యాల్ని సాధించగలమని చెప్పారు. ముఖ్యముగా తక్కువ ప్రీమియంతో అందే జీవిత భీమా పథకాలకు సంబంధించి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన సూచించారు. మనము గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పరోక్షంగా సేవను అందించిన వారు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ యం.వీరన్న, ఐపిపిబి మేనేజర్ సంజయ్, మెయిల్ ఓవర్సీస్ దుర్గాప్రసాద్, పాల్వంచ సబ్ పోస్ట్ మాస్టర్ నాగమణిషా, బ్రాంచి పోస్ట్మాస్టర్ బండి ఎల్లారావు తిలక్, రామారావు, సిద్దయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహాల మంజూరులో సర్వేను వేగవంతం చేయాలి

**పాల్వంచ/ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ పక్కా గృహాల మంజూరులో సర్వే అధికారులు సర్వేను వేగవంతం చేయాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్



కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కమీషనర్ కె . సుజాతను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన పేదలకు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి సాయం హామీ మేరకు ప్రజాపాలన సభలలో దరఖాస్తులు స్వీకరించిందన్నారు. మంజూరు విషయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్వే టీం చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు.
లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు కొత్వాల ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని వివరాలు సేకరించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారనీ, సర్వేలో ఆలస్యమైనా ఆందోళన చెందవద్దనీ కొత్వాల అన్నారు. లబ్ధిదారుని ఇంటి స్థలంకు సంభందించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లేకున్నా సాదాబైనామా, ఎగ్రిమెంట్ డాక్యుమెంట్లతో మంజూరు చేసేలా అధికారులను కోరామన్నారు. దరఖాస్తుదారు అడ్రస్ దొరకక పోయినా, దానిపై విచారించి ప్రతి ఒక్క దరఖాస్తును సర్వే చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, ( ఎల్ డి ఎం)కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, కాపా శ్రీను, చాంద్ పాషా, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నెహ్రూ కప్

### భద్రాద్రికి తరలి రానున్న రాష్ట్ర నలుమూలల క్రీడాకారులు
### నెహ్రూ కప్ ను విజయవంతం చేయండి
### నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి

**భద్రాచలం టౌన్/ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి ) :**
భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం నుంచి 29 వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర ప్రైజ్ మనీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్, ఐటిసి పి.ఎస్.పి.డి, బత్తినేని ప్రకాష్, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్, పాకాల దుర్గాప్రసాద్ ల సౌజన్యంతో పట్టణ ప్రముఖుల సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ లు తెలిపారు. 1994లో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంటును తోటమళ్ళ బాలయోగి భద్రాచలం, వాతాడి దుర్గా అశోక్ ప్రారంభించడం జరిగింది. మారుమూల ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం పుణ్యక్షేత్రంలో భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీదుగా ఈ టోర్నమెంట్ ప్రారంభించటం గమనార్హం. నాటి నుంచి నేటి వరకు నిరాటంకంగా కొనసాగుతూ 29వ సంవత్సరం కూడా నెహ్రూ కప్ క్రికెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానమును ఇందుకోసం అందంగా తీర్చిదిద్దారు. గ్రౌండ్ లో నలుదిక్కుల షామీయనాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా పిచ్ నిర్మాణం చేశారు. సైడ్ వాల్ స్క్రీన్ ల మధ్య ఈ టోర్నమెంట్ జరగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుంచి మొత్తం 21 జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొననున్నాయి. స్థానికుల సహాయ సహకారాలతో ఈ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు. భారతదేశంలోనే తొలి ప్రధాని నెహ్రూ పేరు మీదుగా ఇన్ని సంవత్సరాలు టోర్నమెంట్ నిర్వహించిన చరిత్ర లేదని, ఆ ఘన కీర్తి భద్రాచలంలో నిర్వహిస్తున్న నెహ్రూ కప్ కే దక్కిందని నెహ్రు కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోకులు వెల్లడించారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ ద్వారా ఎంతోమంది యువతి, యువకులు క్రికెట్ లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపారు. నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని, నెహ్రూ కప్ క్రికెట్



టోర్నమెంట్ ప్రారంభ వేడుకకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ సభ్యులు, ఐటీసీ అధికారులు,పట్టణ ప్రముఖులు తదితరులు హాజరు కానున్నారని, ఈ వేడుకకు పట్టణ ప్రజలు, క్రికెట్ అభిమానులు తదితరులు తరలి రావాలని నెహ్రూ కప్ టోర్నమెంట్ గౌరవ సలహాదారులు ఎస్.కే అజీం, నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, ఉపాధ్యక్షులు గుమ్మలూరు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎం నాగార్జున, నిర్వాహక కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్ తదితరులు వెల్లడించారు.

## కార్మికులను కష్టపెట్టిన ప్రభుత్వాలు కొనసాగిన చరిత్ర లేదు

### సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి
### రెండో రోజు కొనసాగిన పంచాయితీ కార్మికుల టోకెన్ సమ్మె

**భద్రాచలం టౌన్/ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి ) :**
గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురిచేసి పస్తులంచి ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అన్నారు. కనీస వేతనం ఉద్యోగ భద్రత కోసం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె రెండవ రోజు యధా విధంగా కొనసాగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద వివిధ రకాల నిరసనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎవరూ చేయలేనటువంటి పనులను గ్రామపంచాయతీ కార్మికులు ఎంతో ఇష్టంగా పని చేస్తున్నప్పటికీ వారి ఖాళీ కడుపుతో ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని అన్నారు. సరైన వేతనం రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలవుతూ అనారోగ్యాలకు గురవుతూ అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాలించిన ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకపోవడం వలన ఆ ప్రభుత్వం మట్టి కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.
కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ,ప్రమాద బీమా పథకాన్ని 10 లక్షలు చేయాలని అదేవిధంగా,పని భద్రత కల్పించాలని , అధికారుల వేధింపులను ఆపాలని, డిమాండ్ చేశారు. అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్లతో కార్మికులు చేస్తున్న ఈ సమ్మెను ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకుని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిశీలించకపోతే రాబోయే



కాలంలో నిరవధిక సమ్మె చేయటానికి కూడా వెనుకడమని హెచ్చరించారు.
పంచాయతీ కార్మికుల న్యాయమైన పోరాటానికి ప్రజలు కూడా సంఘీభావాన్ని తెలియజేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి చర్చలకు పిలిచి వారి సమస్యలను డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నర్సారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ఎన్.నాగరాజు ,ఏ రత్నం, మనోజ్ రెడ్డి, వీరన్న, విజయ, భాను, అనసూయ, సుశీల, ప్రసాద్ రెడ్డి పీ, భద్రమ్మ కార్మికులు పాల్గొన్నారు

## అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించిన తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు బి రవీంద్ర నాయక్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
శనివారం డాక్టర్ బి.రవీంద్ర నాయక్ తెలంగాణ వైద్య ఆరోగ్య సంచాలకులు ఖమ్మం జిల్లా లో మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. మొదటిగా అర్బన్ హెల్త్ సెంటర్ అన్ని గదులను చూసి, ఫార్మసీ లో గల బిన్ కార్డ్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి మందుల వివరాలను, రోజు వారి రోగులకు ఇచ్చే మందుల వివరాలను, %వ% ఔషధి ద్వారా ఇండెంట్, రోగులకు సరిపడా మందులను, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ప్రకారం బ్యాలెన్స్ చెక్ చేశారు స్టోర్ మైంటైన్ సంతృప్తి వ్యక్తం చేసి, ల్యాబ్ ను పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు అడిగి రిజిస్టర్ చెక్ చేశారు. అలాగే టీ హబ్ కు శాంపిల్ పంపిస్తున్నారా అని అడిగారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేసి, బెడ్ లను పరిశీలించి పేషెంట్ తో మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రోగ్రాం అధికారులు, అర్బన్ హెల్త్ సిబ్బంది తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ, వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్, డి ఈ ఓ ల విధులు,ఏ విధమైన సేవలు అందిస్తున్నారో అడిగి అవుట్ రిచ్ సెషన్స్ నందు జరిగే సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తదనంతరం మాతా శిశు సంక్షేమంలో ఎర్లీ రిజిస్ట్రేషన్, ఏ ఎన్ సి చెకప్, అనేమియా గుర్తింపు తగు సేవలు బర్త్ ప్లాన్ గురించి చేసిన సేవలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసే విధానం ప్రోగ్రాం అధికారి ని అడిగి అన్ని ఇండికేటర్లలో జిల్లా ను ముందుంచాలని చెప్పారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమంలో గల (9)కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిబద్ధత తో అమలు జరిపి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని చెప్పారు. సంక్రమణ వ్యాదుల పట్ల నిబద్ధత తో సేవలు అందించాలని, టీ బి ని అరికట్టడంలో సిబ్బంది నివారణ కార్యక్రమాలు జరిపి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని కార్యక్రమాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐ ఈ సి ) ఎంతో ముఖ్యమని దీని ద్వారా ప్రజలలోకి ప్రతి కార్యక్రమాన్ని తీసుకొని వెళ్లి అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి పీ హెచ్ సి లో బయో మెడికల్



వేస్టేజ్, శానిటేషన్ కార్యక్రమాలు అమలు చేయాలని,ఆసుపత్రి కాన్పులు పెంచాలని, ఆలోపటికి యాక్ట్ నిబంధనలు పాటించే విదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని, పేద ప్రజలకు వైద్యం అందేవిదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు ప్రకారం నడపాలని చెప్పారు. ముక్యంగా ఫైర్ సేఫ్టీ విధానాలను అమర్చాలని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ లో ప్రతి ఉద్యోగి తమకు నిర్దేశించిన పనిని చేయటంలో అలసత్వం ప్రదర్శించారాదనీ వైద్యులు, సిబ్బంది మంచిగా పని చేసి జిల్లాకు, శాఖకు మంచి పేరు తెచ్చి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు, డాక్టర్ వెంకటరమణ, డెమో సాంబశివరెడ్డి, వైద్యులు డాక్టర్ చైతన్య మరియు సిబ్బంది పాల్గిన్నారు.

## నల్ల బెల్లం, పటిక పట్టివేత

### అశోక్ లేలాండ్ ట్రాక్ స్వాధినం
### ఒక వ్యక్తి అరెస్ట్, మరొకరు పరారీ

**అశ్వాపురం/ డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) :**
ఆశ్వాపురం మండలం పిచ్చుకల తండా గ్రామానికి చెందిన బదావత్ కోటేశ్వర రావు, కొత్తగూడెం పెద్ద బజారుకు చెందిన సంజయ్ లడ్డ ఇద్దరు కలిసి నాటుసారా తయారీకి వాడు ముడి పదార్థాలు అయినా బెల్లం, పటికలు తమ



దగ్గర ఉన్న ట్రక్ లో కొత్తగూడెం నుంచి తీసుకు వచ్చి పిచ్చుకల తండ గ్రామ శివారున అటవీ ప్రాంతంలో బట్టీ పెట్టి నాటుసారా తయారు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో అమ్మకాలు జరుపుతున్నారాన్న సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ , మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది దాడులు నిర్వహించి (108) కేజీల బెల్లం, (05)కేజీల పటిక, (02) లీటర్ల నాటుసారా, అశోక్ లేలాండ్ ట్రక్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పర్చుకొని, (100) లీటర్ల బెల్లం పానకం సంఘటన స్థలంలో ధ్వంసం చేసినట్లు, వారివురి మీద కేసు నమోదు చేసినట్లు మణుగూరు ఎక్సైజ్ సీ ఐ రాజిరెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ లు గౌతమ్, కిషోర్ బాబు సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, రమేష్, ప్రసన్న, శ్రీను, అమల పాల్గొన్నారు.

## జనవరి 6 లోపు మైనారిటీలు వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జనవరి 6 లోపు మైనారిటీలు వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, సిక్కు, బౌద్ధులు, జైనులు పార్సికులు) నుండి వివిధ రంగాలలో వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 18-35 సంవత్సరాల లోపు ఇంటర్ ఆపైన చదివిన అర్హులైన మైనార్టీలు హార్డ్వేర్ అండ్ నెట్వర్కింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ రంగాలలో మూడు నెలల కాల పరిమితి గల వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు సమర్పించాలని, మైనారిటీల వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షా యాభై వేల లోపు ఉండాలని తెలిపారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు కలెక్టరేట్ రెండవ అంతస్తు లోని ఎస్-29 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, ఖమ్మం కార్యాలయంలో జనవరి 6 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తుతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత పరచాలని, ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

### ఎంపీ ఓ,ఏమ్. రవీంద్ర ప్రసాద్.

**కారేపల్లి, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:**
మండల పరిధిలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు వైద్య సిబ్బంది చేపడితే వ్యాధులను నియంత్రించవచ్చని స్పెషల్ అధికారి




ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వార్షిక ప్రణాళిక సంబంధించి ప్రత్యేక సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించటంతోపాటు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం పల్లె దబాఖానాలకు 104రకాల మందులను సరఫరా చేస్తుందన్నారు. సమావేశంలో వైద్యులు జి. తులసీదాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకుంటే రోగాలను నివారించవచ్చన్నారు. దగ్గు జలుబు వస్తుందన్న క్రమంలో రాత్రి సమయాల్లో పెరుగు తీసుకోకపోవటం మంచిదన్నారు.ఆరోగ్య కార్యకర్తలు ఇంటి ఇంటికి తిరిగి తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కళావతి, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు టి. అనంతమ్మ, జమీల బేగం, మమత, ఏఎన్ఎం ,ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై దృష్టి సారించాలి

### ఎంపీ ఓ, ఎం రవీంద్ర ప్రసాద్

**కారేపల్లి డిసెంబర్ 29 , ప్రజా జ్యోతి:** గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరే ఇంటి పన్ను వృత్తి పన్నులను ప్రజల సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సింగరేణి మండల పంచాయతీ అధికారి ఏం.రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన



గ్రామ సభలో ఎంపీ ఓ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది ప్రధానంగా పారిశుధ్యం పైనే దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, చెరువు కట్ట ప్రాంతాల్లో సోమవారం మరం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు. ప్రధానంగా రహదారుల ప్రక్కన డ్రైనేజీకి ముందు భాగంలో రాళ్లు చెత్త చెదారం తొలగించాలని సిబ్బందికి తెలిపారు. గ్రామపంచాయతీకి నిధుల విడుదల ఆలస్యమవుతున్నందున స్థానికంగా దాతల సహకారంతో చిన్న చిన్న పనులు చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్, ఉప సర్పంచ్ భాగం వెంకట అప్పారావు ,బట్టు నరసయ్య, అంగన్వాడీ టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ ,జమీల బేగం, మమత ,ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది సేతురాజుపల్లి నాగేశ్వరావు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈఃుఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్



పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు. డీఆర్‌ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్‌ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు. 'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్‌ఎండిఏ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్‌ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు.

'27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్‌ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

# 31న దావత్‌లు బంద్ చేసుకోండి

మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల



ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

## గర్భిణీలు, బాలింతల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

## వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు

## మాత,శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 28,(ప్రజాజ్యోతి)

సిబ్బంది సమయపాలన పాటిస్తూ తల్లీ బిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చేవారి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్(మాతా శిశు ఆరోగ్య కేంద్రం) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలు కలియ తిరుగుతూ వసతులు పరిశీలించారు. ఆరోగ్యశ్రీ, గైనిక్ వార్డు, ఏఎన్ సీ-2, స్కానింగ్ రూమ్, టిఫా స్కానింగ్ రూమ్, ల్యాబ్, లేబర్ రూమ్, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, మెటర్నటీ వార్డులు ఇంక్యుబేటర్ లో ఉండే చిన్నారుల ఎస్ఎన్ సీయూ బ్లాక్ ను సందర్శించారు. ఆయా విభాగాల రిజిస్టర్లు పరిశీలించి అందిస్తున్న వైద్య సేవలు, వార్డుల్లో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. ఎంసీపీ కార్డులో అన్ని





వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నెలల వారీగా జరుగుతున్న స్కానింగ్ వివరాలు, ల్యాబ్ పరీక్షల వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. మెటర్నిటీ వార్డులో బాలింతలతో మాట్లాడారు. వైద్యం మంచిగా అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని సూచించారు. చిన్నారులను ఉంచే ఇంక్యుబేటర్ రూమ్ (ఎస్ఎన్ సీ యూ బ్లాక్) వద్దకు వెళ్లి పలు వివరాలు తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. హై రిస్క్ గర్భిణీలను కూడా జాయిన్ చేసుకోవాలని సూచించారు. తల్లీ బిడ్డ ఆరోగ్యం ముఖ్యమని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

### మరమ్మతులుంటే చేయించండి

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని సిబ్బందికి సూచించారు. ఏసీలు అన్నీ పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన మరమ్మత్తులు చేయించుకొని, వైద్య పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఇన్ చార్జి ఆర్ఎంవో నవీనకు చెప్పారు.కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, పల్మనాలజిస్ట్ నరేందర్, డాక్టర్లు జ్యోతి, సుహాసిని, నర్సింగ్ సూపరింటేడెంట్ సరిత తదితరులు ఉన్నారు.

# నుమాయిష్ కు తగిన ఏర్పాట్లు చేయాలి

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి )

జిల్లా కేంద్రంలో నిర్వహించబోవు నుమాయిష్ (ఎగ్జిబిషన్) కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను



ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నుమాయిష్ నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 5 నుంచి 7 వ తేదీ వరకు మూడు రోజులపాటు 'నిర్మల్ ఉత్సవాలు' పేరుతో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నుమాయిష్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, విద్య, పెయింటింగ్స్, హస్త కళలు, మహిళా స్వయం సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి నుమాయిష్ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ప్రజలందరికీ తెలిసే విధంగా హోర్డింగ్స్ ఏర్పాటు చేసి, కరపత్రాలను పంచాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. చరిత్రకారులతో జిల్లా చరిత్రను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఎగ్జిబిషన్ సందర్భంగా వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ప్రజలను ఆకర్షించే విధంగా నుమాయిష్ పరిసర ప్రాంతాలను అందమైన లైటింగ్ తో ముస్తాబు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న ప్రజలు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న వస్తువులను ప్రదర్శించేందుకు అనుమతులకై ఆన్ లైన్ లింకు ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునన్నారు. ఇతర వివరాల కోసం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి చరవాణి నంబరు 9849913071 ను సంప్రదించవచ్చునని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఈఓ పి. రామారావు, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఈడీఎం నదీమ్, డిఎమ్ హెచ్ఓ రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

మొదటిపేజీ తరువాయి..

ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

÷ూష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ÷నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనోరంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.

# జనవరి ఒకటి నుంచి భూ భారతి సేవలు

మొదటిపేజీ తరువాయి..

భూముల కొల్లగొట్టినవారిని వెలికి తీసే పనిలో నిమగ్నంకానుంది ప్రభుత్వం. ధరణి చాటున వేలాది ఎకరాల భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దలు భరతం పట్టనుంది రేవంత్ సర్కార్. పోర్టల్ నిర్వహణ మారడంతో ధరణిపై ఫోరెన్సిక్ ఆడిటింగ్‌కు సర్కార్ రెడీ అయ్యింది. దీంతో రెవెన్యూ శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది. రాత్రికి రాత్రే వందల ఎకరాలు కొల్లగొట్టారని ఇప్పటికే స్పష్టం చేశారు ప్రభుత్వ పెద్దలు. అర్ధరాత్రి వేళ ఎవరు లాగిన్ అయ్యారు? ఏ సర్వర్ నుండి ఏ ఐపీ అడ్రస్ లావాదేవీలు చేసేవారు? ఏ సర్వే నెంబర్ నిషేధిత జాబితా నుండి తొలగించారు? అనే అంశాలపై ఫోకస్ చేయనుంది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో ధరణి లావాదేవీలు ట్రాన్సాక్షన్ హిస్టరీ ద్వారా కీలక విషయాలు వెల్లడి కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. సుమారు 2 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యినట్టు ఇటీవల వెల్లడించారు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. నిషేధిత జాబితా భూములు రాత్రికి రాత్రే ఓ పెద్ద మనిషి సమక్షంలో డీల్ జరిగిందంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే. ఒక్క హైదరాబాద్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలు హాం ఫట్ అయినట్టు ప్రభుత్వ వర్గాల మాట. 2014 నుండి రికార్డులు పరిశీలించి ధరణి పోర్టల్ లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేయిస్తోంది. ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను వేగవంతం చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. దీంతో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్రతోపాటు రెవెన్యూ కీలక అధికారుల గుట్టు బయటపడనుంది.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

మొదటిపేజీ తరువాయి..



పరిధిలోని టాస్, హోయిస్ట్, పార్క్ హయత్, లీలా హైదరాబాద్ స్టార్ హోటల్ అండ్ బార్‌లలో తనిఖీలు చేశారు. ఉప్పల్ పరిధిలోని వేవ్ పబ్, రాజేంద్ర నగర్‌లోని సిలెబర్ టెర్రేస్ కిచెన్‌లో తనిఖీలు చేపట్టారు. ఫిల్మ్ నగర్ లోని మూన్ ÷న్ పబ్, జూబ్లీహిల్స్ లోని పలు పబ్బులు, బార్లలో తనిఖీలు చేశారు. సరూర్ నగర్ పరిధిలోని అర్బన్ బీట్స్, నైన్ ఓ నైన్, 1634ఈస్ట్ బార్, మోకిల పరిధిలోని రిసార్టులు, బార్లలో తనిఖీలు చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి పరిధుల్లోని పబ్బులు బార్లలో పోలీసులు తనిఖీ చేసిన వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకున్నారు.పబ్బులలో డ్రగ్స్ దొరుకితే సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సమయం ఇచ్చిన ప్రకారమే పబ్‌లు నిర్వహించాలని తెలిపారు. మందు సప్లై కూడా సమయం పాటించాలని సమయానికి మించి మందులు సప్లై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకోకుండా పబ్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఏమాత్రం అలసట నిర్వహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యం గా ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ను కట్టడి చెయ్యడం లో ఎక్సైజ్ శాఖ బాగా కృషి చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించామన్నారు. పబ్స్ పై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని, గంజాయి నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ ధూల్ పేట్ నిర్వహించామన్నారు.

# సాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ భద్రత తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

రాజుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాం భద్రత కేఆర్ ఎంబీ అధీనంలో ఉండటంతో సీఆర్ పీఎఫ్ బలగాలతో భద్రత నిఘాలో ఉంది.. ఇరు రాష్ట్రాల మధ్య అవగాహన రావడంతో సీఆర్పీఎఫ్ నుంచి భద్రతపరమైన చర్యలను ఎస్పీఎఫ్ అప్పజెప్పారు. బోర్డుకు ఇండెంట్ ఇస్తున్నా తెలంగాణను పదేపదే అడగాల్సి వస్తోందని..13వ గేటు నుంచి తమ వైపు ఉన్న గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం 13వ క్రెస్ట్ నుంచి ఏపీ పరిధిలో మిగతా భాగమంతా తెలంగాణ పరిధిలో ఉన్నది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును ఏపీ బలవంతంగా ఆక్రమించిందని తెలంగాణ కేంద్రానికి ఫిర్యాదు చేయడం వంటి పరిణామాలతో ఎన్నికల సమయంలో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి.

ఈ క్రమంలో సమయంలో కేంద్ర బలగాలు రంగ ప్రవేశంతో కాస్త ఉద్రికత్త తగ్గింది. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ, జలవనరుల శాఖలు రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, కృష్ణా బోర్డుకు చెందిన ఇద్దరు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన కూడా చేశారు. ఐతే ఏపీ పునర్వ్యవస్థీకణ చట్టం ప్రకారం సాగర్ నిర్వహణ తెలంగాణే చూస్తుందని, కాబట్టి వెంటనే ప్రాజెక్టును అప్పగించాలని తెలంగాణ కేంద్రానికి వరుస లేఖలు రాసింది. కేంద్ర హోంశాఖ సూచించిన విధంగా 2023 నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగేలా చూడాలని కోరింది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967